

వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో చోటు దక్కిన నందమూరి బాలకృష్ణ గారికి హృదయపూర్వక అభినందనలు. 50 ఏళ్ల నటప్రస్థానం, సినీ-రాజకీయ-సామాజిక సేవలకు దక్కిన ఈ గౌరవం తెలుగు ప్రజలందరికీ గర్వకారణం. తండ్రికి తగ్గ తనయుడిగా బాలయ్య చిరస్మరణీయుడు.

ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ




సోమవారం 25.08.2025

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 సంచిక - 132 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00

# ఎరువుల కొరత రానివ్వొద్దు

**ఎరువుల లభ్యతలో... సరఫరాలో తేడా రాకూడదు**

**ఎరువులు బ్లాక్ మార్కెట్టుకు తరలిపోకుండా విజిలెన్స్ నిఘా పెట్టాలి**

**ఆకస్మిక తనిఖీలు చేపట్టి నిల్వలు చెక్ చేయండి**

**ఎరువులు పక్కదారి పట్టిస్తే లైసెన్సులు రద్దు చేయండి**

**దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టే బాధ్యత వ్యవసాయ శాఖదే**

**జిల్లాల వారీగా ఎరువులు, యూరియా లభ్యతపై సీఎం ఆరా**

**సీఎస్, డీజీపీ, విజిలెన్స్, వ్యవసాయ అధికారులతో సీఎం టెలీకాన్ఫరెన్స్**

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** ఎరువుల సరఫరా విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఎరువుల లభ్యత, సరఫరాపై సీఎం చంద్రబాబు ఆదివారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. సీఎస్, డీజీపీ, ఇంటెలిజెన్స్, వ్యవసాయ శాఖ, విజిలెన్స్ అధికారులతో సీఎం సమీక్షించారు. జిల్లాల వారీగా ఎరువుల లభ్యత ఏ విధంగా ఉంది, సరఫరా ఎలా జరుగుతోందనే అంశంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లాల్లో ఉన్న పరిస్థితిని అధికారులు వివరించారు. అవసరానికి తగ్గట్టుగానే ఎరువులు, యూరియాను అందుబాటులో ఉంచుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మార్క్ ఫెడ్ ద్వారా ఎంతమేర ఎరువులను సరఫరా చేస్తున్నారని చంద్రబాబు అడిగారు. ప్రైవేట్ డీలర్లకు ఎరువుల కేటాయింపు తగ్గించి మార్క్ ఫెడ్ ద్వారానే ఎక్కువగా సరఫరా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మార్క్ ఫెడ్ ద్వారా దాదాపు 70 శాతం మేర ఎరువులు రైతులకు సరఫరా అయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఎరువులు పక్కదారి పట్టకుండా చూడాలని సీఎం చంద్రబాబు సూచించారు. భారీ స్థాయిలో విజిలెన్స్ తనిఖీలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీంతో పాటు యూరియా, ఎరువుల స్టాక్ కూడా చెక్ చేయాలని విజిలెన్స్ అధికారులను సీఎం ఆదేశించారు. అలాగే వ్యవసాయేతర అవసరాలకు యూరియా తరలిపోకుండా కట్టడి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. అలాగే ఎరువుల సక్రమ వినియోగంపై రైతుల్లో అవగాహన పెంచాలని సీఎం సూచించారు. ఇదే సందర్భంలో ఎరువులు, యూరియా సరఫరా విషయంలో జరిగే దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సీఎం సూచించారు. పొరపాట్లు ఉంటే సరి చేసుకోవాలని...

మిగతా 2లో...

## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో బాలకృష్ణకు



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** ప్రముఖ నటుడు బాలకృష్ణకు అరుదైన గౌరవం దక్కింది. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (గోల్డ్ ఎడిషన్)లో ఆయన పేరు చేరింది. భారతీయ చలన చిత్ర పరిశ్రమలో ఈ పురస్కారానికి ఎంపికైన తొలి నటుడిగా నిలిచారు. ఆయన సినీ కెరీర్‌కు 50 ఏళ్లు పూర్తయిన సంగతి తెలిసిందే. ఇప్పటికీ హీరోగా కొనసాగుతుండడం విశేషం. ఈ మేరకు ఆయన అవార్డుకు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లో ఈ నెల 30న బాలకృష్ణను సత్కరించనున్నారు. ఈ పురస్కారానికి ఎంపికైన బాలకృష్ణకు ఆయన కుమార్తె బ్రాహ్మణి, నటుడు నారా రోహిత్ తదితరులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.

**అన్ని జానర్లలో నటించిన ఏకైక అగ్ర నటుడు.. :** 1974లో ‘తాతమ్మ కల’తో బాలకృష్ణ సినీ జీవితం మొదలైంది. ‘మంగమ్మగారి మనవడు’, ‘సీతారామకల్యాణం’, ‘సమరసింహారెడ్డి’, ‘నరసింహనాయుడు’, ‘సింహా’.. ఇలా క్లాస్, మాస్ అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించి, విజయాలు అందుకున్నారు. 1000కి పైగా రోజులు ప్రదర్శితమై ‘లెజెండ్’ సరికొత్త రికార్డు నెలకొల్పింది. పౌరాణికం, జానపదం, సాంఘికం, సైన్స్ ఫిక్షన్, బయోపిక్.. ఇలా అన్ని జానర్లను టచ్ చేసిన ఏకైక అగ్ర నటుడాయన.

మిగతా 2లో...

## అవినీతి ముసుగు విప్పిన ఆగ్రోస్ కథ..!

- రూ.67 లక్షల ట్రాక్టర్ స్కాం - ఫేక్ కంపెనీలతో కోట్ల మోసం
- వైజ్ఞానిక పరికరాల పేరుతో నాసిరకం సరఫరాలు
- తన తప్పు దాచుకోలేక మంత్రిపై అబద్ధపు ఆరోపణలు
- నకిలీ కంపెనీలతో కోట్ల రూపాయల దోపిడి
- నిజం బయటికొస్తుందని గ్రహించగానే మంత్రి కార్యాలయంపై బురద
- ఆగ్రోస్ అవినీతికి సబంధించిన ఆధారాలు సీఎస్ కు అందచేసిన వ్యవసాయ శాఖ మంత్రి ఓఎస్డీ

రైతు చెమటతో చెల్లించిన రూపాయలను దోచుకోవడం.. ప్రభుత్వాన్ని మోసం చేయడం.. ట్రాక్టర్లపై లక్షల రూపాయల దోపిడి.. నకిలీ కంపెనీలతో నకిలీ బిల్లులు.. రైతులకు రావలసిన పరికరాలు నాసిరకంగా మారిపోవడం.... ఇవన్నీ ఒకే అధికారి చేతిలో పుట్టిన అవినీతి తంతులు. తాను నేరాల్లో మునిగిపోతూ బయటపడతానని గ్రహించగానే, నిజాయితీ గల మంత్రులు-అధికారులపై ఆరోపణలు విసరడం, నేతలపై బురద చల్లి తప్పించుకోవాలని చేసే ప్రయత్నం చేయడం రివాజుగా మారింది. తన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి తప్పుడు ఆరోపణలు చేయడంలో ఆగ్రోస్‌లో అవినీతి అధికారి ఆరితేరిపోయాడని అనే వ్యాఖ్యానాలు వ్యవసాయ శాఖలో వినిపిస్తున్నాయి.

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** ప్రజాస్వామ్యంలో ప్రజలకు నేతలను, అధికారులను ప్రశ్నించే హక్కు ఉంది. కానీ అవినీతి ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, తప్పుడు ఆరోపణలు చేస్తూ తప్పించుకోవడం అనైతికం. ఇదే ధోరణి ఆగ్రోస్ కు చెందిన ఒక అధికారి వద్ద కనబడుతోందని అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇటీవల ఆగ్రోస్ అధికారి... వ్యవసాయశాఖ మంత్రి ఓఎస్డీ పోలీనాయుడుపై చేసిన ఆరోపణలు అసత్యమని ఉద్యోగులు చెబుతున్నారు. . తాను చేసిన అవినీతి బయటపడుతుందన్న భయంతో తప్పు దాచుకునేందుకు తప్పుడు ఆరోపణలు చేసి, బురద చల్లే ప్రయత్నం చేయడం దుర్మార్గం, ప్రజలను మభ్యపెట్టే పన్నాగం తప్ప మరేమీ కాదు. ఇదే పని ఇప్పుడు ఆగ్రోస్‌కి చెందిన అధికారి చేస్తున్నాడని అధికార వర్గాలు ముక్కుసూటిగా చెబుతున్నాయి.

ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టుకోలేడు అన్న సామెతను పాటిస్తూ ఆ అధికారి అడ్డగోలుగా ప్రభుత్వ సొమ్మును తన జేబులో వేసుకున్నాడు. ఈయన చేసిన భారీ అవినీతిపై కూటమి ప్రభుత్వం, వ్యవసాయ శాఖ మంత్రి చర్యలకు సిద్ధమవుతుండడంతో... తాను చేసిన అవినీతి దాచలేని సంకట స్థితిలోకి ఎదుర్కొంటున్న ఆ అధికారి, తన తప్పును కప్పిపుచ్చుకునేందుకే వ్యవసాయ శాఖ మంత్రి కార్యాలయానికి

మిగతా 2లో...

## రాష్ట్రంలోనే విశాఖలో తొలి ప్రకృతి వైద్యశాల

- వచ్చే ఏడాది నుంచి ప్రవేశాలు
- కాకినాడ, విశాఖలో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రులు సిద్ధం
- ధర్మవరం, కాకినాడలో ఆయుర్వేద వైద్య కళాశాలల ఏర్పాటుపై కేంద్రానికి ప్రతిపాదనలు
- వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** గత వైకాపా పాలనలో ఘోరంగా తయారైన ఆయుష్ వైద్య సేవలను మెరుగుపరచడంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించింది. ఆయుర్వేద, హోమియో, యూనాని, ప్రకృతి వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో భాగంగా ఆసుపత్రులను కొత్తగా ఏర్పాటుచేసేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలోనే తొలి తొలి నేచర్ క్యూర్ వైద్య కళాశాల విశాఖలో రాబోతుంది. ఇందులో 2026-27 విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాలు ప్రారంభం కానున్నాయి. విశాఖ, కాకినాడలో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రులు సిద్ధమవుతున్నాయి. అలాగే... విశాఖ నగరంలోనే ప్రభుత్వ ఆయుర్వేద మందుల తయారీ, నాణ్యత పరీక్షల ప్రయోగ శాల కూడా రాబోతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం.. 2016-17లో నేచర్ క్యూర్ ఆసుపత్రి (ప్రకృతి వైద్య కళాశాల),

మిగతా 2లో...

## ఏపీలో లెగసీ వేస్ట్ పూర్తిగా తొలగిస్తాం



**మచిలీపట్నం (జర్నలిస్ట్ ఫైల్) :** అక్టోబర్ 2 నాటికి ఏపీలో లెగసీ వేస్ట్ (గతంలో పేరుకుపోయిన వ్యర్థాలు) పూర్తిగా తొలగిస్తామని మంత్రి నారాయణ తెలిపారు. మచిలీపట్నంలో లెగసీ వేస్ట్ డంపింగ్ యార్డును ఆయన పరిశీలించారు. చెత్త బయో మైనింగ్‌పై మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇప్పటివరకు 72 లక్షల టన్నుల చెత్త తొలగించినట్లు చెప్పారు. మరో 13 లక్షల టన్నులు మిగిలి ఉందని పేర్కొన్నారు. మచిలీపట్నంలో 19 వేల టన్నుల చెత్త తొలగించినట్లు వివరించారు. అదనపు మెషీన్లతో వేగంగా చెత్త తొలగించేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

“ఘన, ద్రవ వ్యర్థాలు తొలగించేందుకు ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. ‘స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర’ ద్వారా చెత్త నిర్వహణపై అవగాహన కల్పిస్తున్నాం. రాష్ట్రంలో రోజూ 7,500 టన్నుల ఘన వ్యర్థాలు వస్తున్నాయి. వీటి నిర్వహణకు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. ద్రవ్య వ్యర్థాల నిర్వహణకు రెండేళ్లలో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తాం” అని నారాయణ తెలిపారు.

## శ్రీశైలానికి స్థిరంగా వరద..



**సున్నిపెంట(జర్నలిస్ట్ ఫైల్):** శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ప్రవాహం స్థిరంగా కొనసాగుతోంది. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 4,71,386 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 5,05,150 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 21,775

మిగతా 2లో...

## పర్యాటక రంగానికి బంగారు భవిష్యత్తు

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** 2026లో జరిగే 41వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్(ఐఏటీఓ) సదస్సుకు పర్యాటకుల గమ్యస్థానమైన విశాఖపట్నం అతిథ్యం ఇవ్వనుందని రాష్ట్ర పర్యాటక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ప్రకటించారు. ఆగస్టు 22 నుండి 24 వరకు ఒడిశాలోని పూరీలో స్వోస్తి ప్రీమియం బీచ్ రిసార్ట్స్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 40వ ఐఏటీఓ వార్షిక సదస్సులో రాష్ట్ర ప్రభుత్వం తరపున టూరిజం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్రసింగ్ షెకావత్,ఒడిశా డిప్యూటీ సీఎం, పర్యాటక మంత్రి ప్రభాతి పరిదా ప్రారంభించిన రిజువేనేట్ ఇన్ బౌండ్‌ఏ2030 అనే అంశంపై జరిగిన మూడు రోజుల ఈవెంట్ లో అజయ్ జైన్ ప్రసంగించి రాష్ట్ర పర్యాటకానికి సంబంధించిన ప్రజెంటేషన్ ఇచ్చారు.



మిగతా 2లో...

## ఉత్తరాంధ్రకు వర్ష సూచన



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** ఐఎండీ సూచనల ప్రకారం వాయవ్య బంగాళాఖాతంలో ఒడిశా, పశ్చిమబెంగాల్ తీరాలకు అనుకుని సోమవారం అల్పపీడనం ఏర్పడే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. దీని ప్రభావంతో రానున్న మూడు రోజులు ఉత్తరాంధ్రలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఉత్తరాంధ్ర తీరం వెంబడి ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు.

భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, హోర్డింగ్స్ వద్ద ఉండరాదని హెచ్చరించారు. అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ పొంగిపొర్లే వాగులు, కాలువలను దాటే ప్రయత్నం చేయరాదన్నారు.

మిగతా 2లో...

## చట్టసభలు.. రాజకీయ లబ్ధికి కాదు



**ఢిల్లీ (జర్నలిస్ట్ ఫైల్) :** చట్ట సభలు.. ప్రజాసమస్యలపై చర్చలు జరపడానికే గానీ.. రాజకీయ లబ్ధి పొందేలా వ్యవహరించడానికి కాదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న ‘ఆల్ ఇండియా స్పీకర్స్ సమావేశం’లో కేంద్రమంత్రి పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్‌లో జరిగే చర్చలు దేశాభివృద్ధిని ప్రభావితం చేస్తాయని చెప్పారు.

“చర్చలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలి. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాలు విపక్షాల కారణంగా సజావుగా

మిగతా 2లో...


## సూపర్ సిక్స్.. సూపర్ సక్సెస్



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** పోలవరం ప్రాజెక్ట్ ను జగన్ పాలనలో వరదల్లో ముంచేశారని, దీన్ని పూర్తి చేసే వ్యక్తి సీఎం చంద్రబాబేనని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ%% “పోలవరం ప్రాజెక్ట్‌పై సీఎం చంద్రబాబుతో చర్చకు వస్తారా అంటూ మాజీ మంత్రి అంబటి రాంబాబు విసురుతున్న సవాల్ చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో పోలవరానికి ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదు. నిర్వాసితుల పునరావాసం,

మిగతా 2లో...

# ఎరువుల కొరత రానివ్వొద్దు



(మొదటి పేజీ తరువాయి)

అదే సమయంలో ఎవరైనా ఫేక్ ప్రచారాలు చేస్తుంటే.. అలాంటి వారిని పసిగట్టి... తగు రీతిన సమాధానం చెప్పాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎరువులు, యూరియా లభ్యత విషయంలో రైతులకు పూర్తి స్థాయి సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి చెప్పారు.

**సమన్వయం చేసుకోవాలి... :** స్థానిక అధికారులతో... జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు నిత్యం సమన్వయం చేసుకుంటూ పని చేయాలని చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. పరిశ్రమలు, రవాణా, విజిలెన్స్, పోలీస్, వ్యవసాయ శాఖల అధికారులు, జిల్లా కలెక్టర్లు సమన్వయంతో రోజువారీ పరిశీలన బృందాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎక్కడైనా సమస్య వస్తే స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఎరువులు బ్లాక్ మార్కెట్టుకు తరలిస్తే కేసులు నమోదు చేయడానికి ఎక్కడా వెనుకాడొద్దని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ధరలు పెంచి ఎరువుల అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎరువులను పక్కదారి పట్టించారని నిర్ధారణైతే... సదరు డీలర్ల లైసెన్సులు కూడా రద్దు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఐఎంఎఫ్ఎస్ పోర్టల్లో సమాచారం అప్డేట్ ఏ మేరకు అవుతుందని ఆరా తీసిన సీఎం...ఐఎంఎఫ్ఎస్ పోర్టల్ లో రియల్ టైమ్ ప్రాతిపదికన సమాచారం అప్డేట్ కావడం లేదని తన దృష్టికి వచ్చిందన్నారు. సాకులు చెప్పకుండా.. పోర్టల్లో సమాచారం నిరంతరం అప్డేట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అత్యధికంగా ఎరువులు అమ్ముతున్న రిటైలర్లు... తరచుగా కొనుగోలు చేస్తున్న వారు ఎవరైనా ఉన్నట్టు గుర్తిస్తే... అలాంటి వారి విషయంలో వెంటనే దర్యాప్తు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతు సేవా కేంద్రాలు, సహకార సంఘాల వద్ద సరిపడా నిల్వలు ఉండేలా చూసుకోవాని అధికారులను ఆదేశించారు. బయట ప్రైవేట్ డీలర్ల కంటే.. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఎరువుల సరఫరా ఎక్కువగా జరిగేలా చూడాలన్నారు. రిటైల్ కేంద్రాల వద్ద కానీ.. పీఏసీఎస్ ల వద్ద కానీ యూరియా, ఎరువుల కోసం రైతులు పడిగాపులు పడే పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని సీఎం చెప్పారు.

# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో బాలకృష్ణకు

(మొదటి పేజీ తరువాయి)

**అటు జాతీయ అవార్డు.. ఇటు రికార్డు :** సినీ రంగానికి తాను చేసిన సేవలకుగానూ కేంద్ర ప్రభుత్వం అందించిన పద్మభూషణ్ పురస్కారాన్ని బాలకృష్ణ కొన్ని నెలల క్రితం స్వీకరించిన సంగతి తెలిసిందే. ఇటీవల ప్రకటించిన 71వ జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో.. టాలీవుడ్ నుంచి ఉత్తమ చిత్రం అవార్డుకు బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరి' ఎంపికైంది. ఈ క్రమంలో తాజాగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సులో చోటు దక్కడంపై అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

39

బాలయ్య సినీ ప్రయాణం.. దేశ చలనచిత్ర చరిత్రలో సువర్ణాధ్యాయం: సీఎం చంద్రబాబు

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** ప్రముఖ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సినీ ప్రయాణం.. దేశ చలనచిత్ర చరిత్రలో సువర్ణాధ్యాయమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (గోల్డ్ ఎడిషన్)లో బాలయ్య స్థానం సంపాదించిన నేపథ్యంలో సీఎం 'ఎక్స్'లో పోస్ట్ చేస్తూ అభినందనలు తెలిపారు. "సినిమా పట్ల ఉన్న అంకితభావం వల్లే ఆయనకు ఈ గుర్తింపు లభించింది. చరిత్రాత్మక మైలురాయిని సొంతం చేసుకున్న బాలయ్యకు అభినందనలు" అని చంద్రబాబు పేర్కొన్నారు.

మరోవైపు మంత్రి నారా లోకేశ్, ఇతర మంత్రులు కూడా బాలకృష్ణకు అభినందనలు తెలిపారు. "సినీ రంగంలో 50 ఏళ్ల ప్రయాణం పూర్తిచేసుకున్నందుకు బాల మావయ్యకు అభినందనలు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సులో ఆయన స్థానం సంపాదించడం మా కుటుంబానికి, తెలుగు సినిమాను ఆరాధించే ప్రతి ఒక్కరికీ గర్వకారణం" అని లోకేశ్ పేర్కొన్నారు. మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయ స్వామి, కొల్లు రవీంద్ర, అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, గుమ్మిడి సంధ్యారాణి, అనగాని సత్యప్రసాద్ తదితరులు బాలయ్యకు అభినందనలు తెలిపారు. యావత్ తెలుగు జాతికి ఇది గర్వకారణంగా వారు అభివర్ణించారు. బాలకృష్ణ 50 ఏళు ్లగా సినిమాల్లో నటిస్తూ విలక్షణ పాత్రలతో కోట్లాది మంది మనసులు గెలుసుకున్నారని ప్రశంసించారు.

# చట్టసభలు.. రాజకీయ లబ్ధికి కాదు

(మొదటి పేజీ తరువాయి)



జరగలేదు. ఇది ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. దీని గురించి ప్రజలు, ప్రజాప్రతినిధులు ఆలోచించాలి. అర్ధవంతమైన చర్చలు జరగాలి. సభా గౌరవాన్ని, స్పీకర్ పదవి గౌరవాన్ని పెంపొందించడానికి కృషి చేయాలి. ప్రజాసమస్యలపై నిష్పాక్షపాతమైన చర్చలు జరపడానికి చట్ట సభలను వేదికగా మార్చుకోవాలి. వాటి నిబంధనల మేరకు సమావేశాలు జరిగేలా చూడాలి"అని అన్నారు.

సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి తొలి భారతీయ స్పీకర్‌గా పనిచేసిన విఠల్‌భాయ్ పటేల్‌కు కేంద్రమంత్రి అమిత్ షా నివాళులర్పించారు. వందేళ్ల క్రితం స్పీకర్‌గా విఠల్‌భాయ్ పటేల్ ఎన్నికతోనే దేశంలో పార్లమెంటరీ చరిత్ర మొదలైందన్నారు. అప్పటి బ్రిటిష్ పాలనలో 1919 డిసెంబర్ 24న దేశంలో సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ ఏర్పాటైంది. 1925లో విఠల్‌భాయ్ పటేల్ ఈ సభకు స్పీకర్‌గా ఎన్నికయ్యారు.

# సూపర్ సిక్స్.. సూపర్ సక్సెస్

(మొదటి పేజీ తరువాయి)

కాలువల పనులు గాలికొదిలేశారు. రివర్స్ టెండరింగ్ పేరుతో డయాఫ్రం వాల్ ను విధ్వంసం చేశారు. కేంద్రం ఇచ్చిన నిధులను దుర్వినియోగం చేశారు" అని వ్యాఖ్యానించారు."జగన్ హయాంలో 26 నెలలపాటు జలవనరుల శాఖ మంత్రిగా పనిచేసిన అంబటి రాంబాబు ఒక్క సాగునీటి ప్రాజెక్ట్ కూడా వేగంగా పూర్తి చేసే ప్రయత్నం చేయలేదు. అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకుపోయి 33 మంది చనిపోయిన సంఘటన, పులిచింతల, గుండ్లకమ్మ, ఎర్రకాలువ గేట్లు తెగిపోవడంపై వైసీపీకి జవాబు చెప్పే అర్హత లేదు" అని మంత్రి అన్నారు."అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు పోలవరం పనులపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తయ్యాయి. ఈ 14 నెలల్లోనే 6 శాతం పనులు పూర్తి చేశాం. నిర్వాసితులకు రూ.1000 కోట్లు పరిహారం చెల్లించాం. ఎడమ కాలువ, డయాఫ్రం వాల్ పనులు వేగంగా జరుగుతున్నాయి. రాష్ట్ర బడ్జెట్ లో రూ.6,705 కోట్లు కేటాయించాం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేసి సాగు, తాగునీరు అందిస్తాం" అని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.

# అవినీతి ముసుగు విప్పిన ఆగ్రోస్ కథ..!

(మొదటి పేజీ తరువాయి)

తన అవినీతి బురద పూయడం ద్వారా , ప్రభుత్వం తీసుకునే చర్యలు నుంచి తాను బయట పడ్డవచ్చనే పన్నగం పన్నినట్లు ఆయన కార్యాలయ సిబ్బంది చెబుతున్నారు. అయితే ఓఎస్డీ పై తప్పుడు ఆరోపణలు , వ్యయసాయ శాఖ మంత్రిపై నిరాధారణ ఆరోపణలు చేయడంతో తన గొయ్యిని తానే తీసుకున్నట్లయింది అంటున్నాయి అధికార వర్గాలు. ఇప్పటికే పలు వర్గాల ద్వారా ఆగ్రోస్ లో జరిగిన భారీ అవినీతి సమాచారం ఇప్పటికే సీఎస్ విజయానంద్ దగ్గరకు చేరింది. ఈ అవినీతి భాగోతాన్ని పరిశీలించిన సీఎస్ కార్యాలయం అవాక్కయిన్నట్లు సమాచారం .

**ట్రాక్టర్ల కొనుగోలు కుంభకోణం**

2017-18లో రైతురథం పథకం కింద రైతులకు 81 ట్రాక్టర్లు కొనుగోలు చేసిన వ్యవహారంలో అధికారి అవకతవకలు చేశాడని ఆరోపణలు ఉన్నాయి. రైతులకు ఆమోదం పొందిన కుబోటా L 4508 ఆల్ రౌండర్ మోడల్ (ధర రూ.7.90 లక్షలు) బదులు, తక్కువ ధర కలిగిన కుబోటా L 4508 DD (ధర రూ.7.06 లక్షలు) మోడల్‌ను సరఫరా చేశారు. దీంతో ఒక్కో ట్రాక్టర్‌పై రూ.83,137/- చొప్పున అన్యాయంగా వసూలు చేసినట్లు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై రైతు బోడపాటి పార్వతీ దేవి ఫిర్యాదు చేయగా, విచారణలోనూ అవకతవకలు బహిర్గతమయ్యాయి. ఈ వ్యవహారంలో సుమారు ఒక్కొక్క ట్రాక్టర్ కు రూ.83,137/-లు చొప్పున 81 ట్రాక్టర్లకు వెరశి రూ.67,34,097/-ల సొమ్ము అమాయక రైతుల నుండి అన్యాయంగా ఆ అవినీతి అధికారే వసూలు చేశాడని, దీనికి సంబంది0చిన సమాచారం ప్రభుత్వం వద్ద ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి.




Sri Chaitanya Graphics

Quotation

To The Managing Director and Vice Chairman AP AGROS Andrapradesh

Sub : Offer for Atomic Absorption Spectrophotometer - ThermoFisher Make

For Sri Chaitanya Graphics & Scientific World



Sri Chaitanya Graphics

INVOICE

Customer Details (Billed to)

Name : The Managing Director and Vice Chairman, AP AGROS

Address : Andrapradesh

State : Andhra Pradesh

కొటేషన్, ఇన్వాయిస్‌లో తేడాగా లెటర్ హెడ్

**ఫేక్ కంపెనీలు - టైలర్ షాప్ అడ్రస్ తో కోట్ల రూపాయల కుంభకోణం**

అగ్రోస్‌కు చెందిన 9 సాయిల్ టెస్టింగ్ ల్యాబ్‌లకు అటామిక్ అబ్సార్ప్షన్ స్పెక్ట్రోమీటర్ (AAS) పరికరాలు కొనుగోలు విషయంలోనూ అవినీతి అధికారి మోసగాడిగా వ్యవహరించినట్లు ఆధారాలు లభించాయి. టెండర్లు లేకుండా M/s. Elico Ltd. పేరుతో వర్క్ ఆర్డర్ ఇచ్చారు. కానీ వాస్తవానికి ఆ కంపెనీలు నకిలీ అని తేలింది. వాటి చిరునామాలు హైదరాబాదులోని ఒక టైలరింగ్ షాప్, వ్యవసాయ అధికారుల సంఘ భవనం అని అధికారుల దర్యాప్తులో బయటపడింది. రూ.18 లక్షలు మాత్రమే విలువగల పరికరాలను రూ.28.10 లక్షలుగా చూపించి ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం కలిగించారని ఆరోపణలు ఉన్నాయి. దీనిపై కూడా ప్రభుత్వం సీరియస్ గా ఆరా తీస్తోంది అని సచివాలయ వర్గాల సమాచారం.

**మళ్ళీ అదే పద్ధతి - అదే అవినీతి :** తర్వాత మళ్లీ 9 ల్యాబ్‌లకు అదే పరికరాలను సరఫరా చేసేటప్పుడు కూడా, కంపెనీ పేరులో ఒక అక్షరం మార్చి మరోసారి నకిలీ బిల్లులు తీయడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు మరోసారి నష్టం కలిగించాడు. ఒక్కో పరికరంపైనే రూ.5.86 లక్షల మాయం జరగడం, ఇది కేవలం ఒక దందా కాదని, పద్దతి పూర్వకంగా పన్నిన మోసం అని అధికారులు చెబుతున్నారు.

**నాసిరకం పరికరాల సరఫరా :** PMKSY - వాటర్ స్కీం కింద పంచాయితీ రాజ్ శాఖ ద్వారా రైతులకు పరికరాల సరఫరా సందర్భంగా అధికారి మళ్లీ అవినీతి దారులు అనుసరించాడట. మంచి నాణ్యమైన పరికరాల బదులు, అధిక ధర కలిగిన నాసిరకం బ్రాండ్లను రైతులకు అందజేశారు. ఈ వ్యవహారం కోర్టు వరకు వెళ్లింది. టెండర్లలోనూ వైట్ ఫ్లూయిడ్‌తో తేదీలు మార్చడం వంటి అక్రమాలు బయటపడ్డాయి. గతంలో కూడా ఈ అధికారి పై ఐపీసీ 409, 420, 468, 471, 477 ఆర్/డబ్ల్యూ 34 కింద కేసులు నమోదై, ఎఫ్.ఐ.ఆర్ పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం.

**తప్పు దాచే కొత్త ఆట - మంత్రిపై బురద చల్లి తప్పించుకోవాలన్న పన్నాగం :**

తన అవినీతి బహిర్గతం అవుతుందని గ్రహించిన సదరు అధికారి, వ్యవసాయశాఖ మంత్రి, ఆయన ఓఎస్డీపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు. వార్తాపత్రికలు, సోషల్ మీడియాలో అవాస్తవ ప్రచారం చేసి తన తప్పులను దాచుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వ అధికారి వద్ద ఉన్న అధికారిక పత్రాలను బహిరంగపరచి సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడం సీసీఏ నిబంధనలకు విరుద్ధం అని ఉన్నతాధికారులు వ్యాఖ్యానిస్తున్నారు.

**ప్రభుత్వం దృష్టిలో కఠిన చర్యలు :**

ఆగ్రోస్‌లో జరిగిన అవినీతి భాగోతం మొత్తం సీఎస్ విజయానంద్ దృష్టికి చేరింది. పరిశీలనలో వాస్తవాలు బయటపడటంతో సంబంధిత అధికారిపై సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించుకున్నట్లు సమాచారం.

**వైసీపీ అండతో అవినీతి - బయటపడిన అసలు ముఖం :**

సదరు అధికారి వెనుక వైసీపీ నేతల అండదండలే ఉన్నాయని, అందుకే మంత్రి, ఓఎస్డీపై తప్పుడు ఆరోపణలు చేసి బురద చల్లే ప్రయత్నం చేశారని అధికార వర్గాలు అంటున్నాయి. అవినీతి మచ్చలేని వ్యవసాయశాఖ మంత్రిపై నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టడం దురుద్దేశపూరితమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# రాష్ట్రంలోనే విశాఖలో తొలి ప్రకృతి వైద్యశాల

(మొదటి పేజీ తరువాయి)

రెండు ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. అప్పటి తెదేపా ప్రభుత్వం చేసిన కృషిని ఆ తరువాత అధికారం లోకొచ్చిన వైకాపా ప్రభుత్వం కొనసాగించ కుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ చూపుతున్న చొరవతో కాకినాడ ఆసుపత్రికి రూ.7.17 కోట్లు, విశాఖలో ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రికి రూ.4.18 కోట్లు, నేచర్ క్యూర్ వైద్య కళాశాలకు రూ.4.08 కోట్లు మంజూరయ్యాయి. మంత్రి సత్య కుమార్ గట్టి ప్రయత్నాలతో కేంద్రం నుంచి మూడు సంవత్స రాల తరువాత నిధుల విడుదల అవుతున్నాయి. దీనివల్ల ఆయుష్ వైద్య సేవలు మెరుగుపడు తున్నాయి.

**నేచర్ క్యూర్ వైద్య కళా శాలలో 2026-27 నుంచి ప్రవేశాలు :** విశాఖలోని విమ్స్ ప్రాంగణంలో రూ.16.40 కోట్లతో చేపట్టిన నేచర్ క్యూర్ వైద్య కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరం నుంచి బ్యాచులర్ ఆఫ్ నాచురోపతి అండ్ యోగా సైన్సెస్ (బీఎన్వైఎస్) కోర్సులో తరగతులు ప్రారంభంకానున్నాయి. బీఎన్ వైఎస్ కోర్సులో 50 సీట్ల భర్తీకి కేంద్రం ఆమోదం తెలుపనుంది. ఈ కళాశాల పక్కనే.. రూ.14.85 కోట్ల వ్యయంతో 50 పడకలతో చేపట్టిన ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రి నిర్మాణపనులు కూడా పూర్తయ్యేద శలో ఉన్నాయి. ఈ ఆసుపత్రిలో ఆయుర్వేద,



హెూమియో, యూనాని వైద్య సేవలు ప్రజలకు త్వరలోనే అందుబాటులోనికి వస్తాయి.

వీటి ఆధారంగా కేంద్రం అడ్మిషన్స్ కు అనుమతి ఇస్తుది. గవర్నమెంట్ ఇన్స్టిట్యూట్ అయినందున అడ్మిషన్స్ త్వరగా స్టార్ట్ చేయడానికి వెసులుబాటు ఉంది.

**నేచర్ క్యూర్ ఆసుపత్రి ఏర్పాటుకు ప్రతిపాదనలు :** నేచర్ క్యూర్ వైద్య కళాశాల ఏర్పాటుకు తగ్గట్లు ప్రత్యేకంగా నేచర్ క్యూర్ ఆసుపత్రి ఏర్పాటుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 50 పడకలతో ఈ ఆసుపత్రి ఏర్పాటుపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. సుమారు రూ.16 కోట్లు కేంద్రం నుంచి రానున్నాయి.

**విశాఖలోనే ఆయుర్వేద మందుల తయారీ, క్వాలిటీ టెస్టింగ్ ల్యాబ్** విశాఖలోని శొంఠ్యాం ప్రాంతంలో సుమారు రూ.6 కోట్లతో ఆయుర్వేద ఫార్మసీ, డ్రగ్ టెస్టింగ్ లేబరోరేటరీల భవన నిర్మాణాలు పూర్తికావొచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సుమారు రూ.5 కోట్లతో పరికరాలు, యంత్రాలు, ఇతర వాటి కొనుగోళ్ల ప్రక్రియ జరగనుంది.

**కాకినాడలో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రి :** కాకినాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో 50 పడకలతో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు కూడా పూర్తయ్యాయి. ఆయుర్వేద, హెూమియో, యూనాని వైద్య సేవలు ఇక్కడ ప్రారంభించేందుకు వీలుగా అవసరమైన వైద్య పరికరాలు, యంత్రాల కొనుగోళ్లు జరుగుతున్నాయి. మూడు నెలల్లోగా ఈ ఆసుపత్రి సేవలు ప్రజలకు అందుబాటులోనికి రానున్నాయి.

**ధర్మవరం, కాకినాడలో ఆయుర్వేద వైద్య కళాశాలల ఏర్పాటుకు ప్రతిపాదనలు! :** నేషనల్ ఆయుష్ మిషన్ కింద కాకినాడలో ఆయుర్వేద వైద్య కళాశాల, శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో ఆయుర్వేద వైద్య కళాశాలల ఏర్పాటుఆమోదం కోసం కేంద్ర ఆయుష్ శాఖకు ప్రతిపాదనలు పంపినట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ వెల్లడించారు. వీటికి సుమారు రూ.45 కోట్లు విడుదలవుతాయి. ధర్మ వరంలో ఆయుర్వేద కళాశాలకు అనుబంధంగా ఉండాల్సిన ఆయుర్వేద ఆసుపత్రిని 50 పడకలతో ఏర్పాటుచేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. మంత్రి సత్యకుమార్ ధర్మవరం నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

# పర్యాటక రంగానికి బంగారు భవిష్యత్తు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో పర్యాటక రంగానికి ఉన్న అవకాశాలను, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఏపీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు కల్పిస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలను, ఏపీ పర్యాటకరంగానికి పారిశ్రామిక హెూదా తదితర అంశాలను వివరించారు. పర్యాటక రంగానికి బంగారు భవిష్యత్ ఉందని అజయ్ జైన్ వెల్లడించారు. పర్యాటకాభివృద్ధిలో టూర్ ఆపరేటర్ల పాత్రను వివరిస్తూ పర్యాటక కేంద్రాల అభివృద్ధికి, పర్యాటకులకు అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన మౌలిక సౌకర్యాల కల్పనలో, పర్యాటక ప్రాంతాలకు రాకపోకల విషయంలో కనెక్టివిటీ అంశంలో ఏపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఈ క్రమంలో ఏపీలో నిర్మించ తలపెట్టిన కొత్త ఎయిర్ పోర్టుల గురించి వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ ఏపీ పర్యాటకాభివృద్ధికి పెద్దఎత్తున కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వచ్చే ఏడాది విశాఖలో జరిగే ఐఏటీఓ సదస్సుకు ప్రతి ఒక్కరికీ ఆహ్వానం పలికారు. ఈవెంట్ లో భాగంగా వ్యాపార సెషన్ లు, ఇండియన్ టూరిజం ఫెయిర్ తదితర అంశాలపై చర్చ జరిగింది.



కార్యక్రమంలో పలు రాష్ట్రాల పర్యాటక శాఖ ఉన్నతాధికారులతో పాటు విమానయాన సంస్థల ప్రతినిధులు, హెూటల్ యజమానులు, టూర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# రంగా విగ్రహాన్ని అపవిత్రం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):** కైకలూరు నియోజకవర్గం కలదిండి మండలం సానా రుద్రవరం గ్రామంలో కొందరు దుండగులు మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని అపవిత్రం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ నాయకులు చందు సాంబశివరావు కోరారు. మంగళగిరిలోని నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ఉన్న రంగా విగ్రహానికి నాయకులు ఆదివారం మధ్యాహ్నం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చందు సాంబశివరావు మాట్లాడుతూ, సానా రుద్రవరం గ్రామంలో రంగా విగ్రహానికి పేడ కొట్టి అపవిత్రం చేశారని ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా రంగా విగ్రహాలకు పాలాభిషేకాలు జరుగుతున్నాయని తెలిపారు. అందులో భాగంగా మంగళగిరిలోను కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే నిందితులను శిక్షించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇవ్వటం సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు. కాపు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు తిరుమల శెట్టి కొండలరావు మాట్లాడుతూ, రంగా విగ్రహాన్ని అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఏ రాజకీయ పార్టీ నేత విగ్రహం అయినా ఈ తరహా దుశ్చర్యలకు పాల్పడటం సరికాదని తెలిపారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ ముఖ్యమంత్రి



చంద్రబాబునాయుడు ఆదేశాలు జారీ చేశారని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పలువురు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్రకు వర్ష సూచన

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశముందన్నారు. మంగళవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## శ్రీశైలానికి స్థిరంగా వరద..

(మొదటి పేజీ తరువాయి)

క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. 10 స్పిల్‌వే గేట్లను 18 అడుగుల మేర ఎత్తి 4,18,060 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 881.50 అడుగుల మేర నీరు ఉంది. ప్రాజెక్టు పూర్తి నీటినిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలకు గానూ.. ప్రస్తుతం 196.11 టీఎంసీల నీరు నిల్వ ఉంది.


# ధాస్యభక్తి ద్వారా త్వరితగతిన దైవానుగ్రహం



**తెనాలి24,(జర్నలిస్ట్ ఫైల్)** నవవిధ భక్తులలో ఏడవది అయిన దాస్య భక్తి ఎంతో గొప్పదని, ఆంజనేయ స్వామి దాస్య భక్తి ద్వారానే శ్రీరాముని అనుగ్రహాన్ని పొందారని, పరమేశ్వర అనుగ్రహాన్ని ప్రసాదించేది, దాశ్యభక్తి అని శ్రీ ఆంజనేయ ధ్యానయోగ మండలి వ్యవస్థాపకులు కిషోర్ గురూజీ పేర్కొన్నారు.

శ్రీ ఆంజనేయ ధ్యాన యోగ మండలి ఆలయాల పరిశుభ్రత కార్యాచరణలో భాగంగా, ఆదివారం దుగ్గిరాల మండలం ఈమని గ్రామ శివారులోని, శివాలయంలో, ఆలయ పరిశుభ్రత సేవలను, వంద మంది యోగా సభ్యులతో నిర్వహించారు. 127వ దేవాలయ పరిశుభ్రత కార్యక్రమం శివాలయంలో నిర్వహించుకోవడం పట్ల, కిషోర్ గురూజీ తమ శిష్యులకు అనుగ్రహ భాషణ చేశారు. నవవిధ భక్తులను, ఏడవది దాస్య భక్తి అని, ఆలయాల పరిశుభ్రత దాస్యభక్తి సేవగా వివరించారు. సభ్యులు ఆలయం పరిశుభ్రత సేవలు, పూజా సామాగ్రి పరిశుభ్రత సేవలు నిర్వహించారు. బెంగళూరు శాఖకు చెందిన వినయ్ కుమార్ వితరణతో మొక్కలు నాటారు. సభ్యులకు యోగాలో, ప్రాణ తపస్సు ధ్యానం గురించి కిషోర్ గురుజి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వర్మ, అర్చకులు మోహనరావు, చిన్నా,యోగా సభ్యులుసావిత్రి,, అన్నం కుమారి, విద్యా కుమారి, రత్నకుమారి, ముంత లక్ష్మి, కోమలాదేవి, టి. సుబ్బారావు,, సూర్యనారాయణ, కృష్ణ, రాంబాబు, ఇస్మాయిల్, శేషగిరి, నాగరాజు, మంచ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మంగారిమఠం దేవస్థానం ఇన్చార్జిగా రామచంద్ర మోహన్ బాధ్యతల స్వీకారం



**బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్) :** బ్రహ్మంగారిమఠం దేవస్థానం నందు ఫిట్ పర్సన్ గా పనిచేస్తున్న శంకర్ బాలాజీని గౌరవ హైకోర్టు నందు పూర్వ పీఠాధిపతి సతీమణి మారుతి మహాలక్ష్మి అతని నియామకం రాజ్యాంగ విరుద్ధమని కోరుతూ కోర్టునందు అప్పీలు చేయగా సస్పెండ్ చేస్తూ ఈనెల తీర్పు 7 వ తేదీన గౌరవ హైకోర్టు తీర్పు ఇచ్చిన విషయం విధితమే. కోర్ట్ ఆదేశాల మేరకు దేవదాయ శాఖ కమిషనర్ బ్రహ్మంగారి మఠం విచ్చేసి అతనిని రిలీవ్ చేస్తూ ఛార్జ్ తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ పట్టేమ్ గురు ప్రసాద్ అసిస్టెంట్ మల్లికార్జున ప్రసాద్ దేవస్థానం మేనేజర్ ఈశ్వర చారి హాజరయ్యారు.

## అన్నప్రసాద పథకానికి విరాళం



శ్రీశైలం (జర్నలిస్ట్ ఫైల్):శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న శాశ్వత అన్నప్రసాద పథకానికి నంద్యాల చెందిన హెచ్. పద్మనాభయ్య రూ. 1,00,116 విరాళం అందజేశారు. ఈ మొత్తాన్ని ఆయన ఆలయ పర్యవేక్షకుడు కె. శివప్రసాద్‌కు అందజేశారు. అనంతరం దేవస్థానం తరపున దాతకు రశీదు, శేషవస్త్రం, ప్రసాదాలు అందజేశారు.

## క్రికెట్ క్రీడపోటీల నిర్వాహణా



తెనాలి(జర్నలిస్ట్ ఫైల్) ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ పొందుతున్న క్రికెట్ క్రీడను స్వర్ణకార సంఘ కార్మికులు ఆటవిడుపుగా నిర్వహించి, క్రీడా స్ఫూర్తి చాటుకోవడం అభినందనీయమని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మహ్మద్ కుద్దూస్ పేర్కొన్నారు.

స్థానిక వి ఎస్ ఆర్ అండ్ ఎన్వీఆర్ కళాశాల క్రీడా మైదానంలో ఆదివారం, కామాక్షి స్వర్ణకార సంఘం, ఏలూరు, విజయవాడ, మంగళగిరి ప్రాంతాల బెంగాలీ స్వర్ణకారులు మధ్య, వన్డే క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఎంతో రసవత్తరంగా కొనసాగిన క్రికెట్ మ్యాచ్ లొ, విన్నర్స్ కు రన్నర్స్ కు బహుమతులు అందజేశారు. బహుమతి ప్రధాన కార్యక్రమానికి, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మహమ్మద్ కొద్దూస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా కుద్దూస్ మాట్లాడుతు స్వర్ణకార సంఘ కార్మికులు నిత్యం విధి నిర్వహణలొ, ఒత్తిడిని అధిగమించేందుకు, ఆటవిడుపుగా క్రికెట్ క్రీడను, క్రీడా స్ఫూర్తితో నిర్వహించుకోవడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కామాక్షి స్వర్ణకార సంఘం అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి షేక్ నాసర్ అహ్మద్, వర్కింగ్ ప్రెసిడెంట్ మొహిద్దీన్ ఇస్మాయిల్, కోశాధికారి వాసు, హనీఫా, తదితర స్వర్ణకార సంఘ కార్మికులు పాల్గొన్నారు.

## మండపాలకు అనుమతులు తప్పనిసరి



బ్రహ్మంగారిమఠం(కడప జిల్లా) జర్నలిస్ట్ ఫైల్ బ్రహ్మంగారిమఠం మండలం పరిసర ప్రాంతాల్లో రాబోయే వినాయక చవితి ఉత్సవాల్లో ఉత్సవ కమిటీ సభ్యులను పిలిచి బ్రహ్మంగారిమఠం సబ్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ దిశా నిర్దేశం చేశారు వినాయక మండపాలు ఏర్పాటుకు అనుమతులు తప్పని సరిగా పొందాలని పోలీస్ విద్యుత్ తదితర శాఖలతో అనుమతి ఉండాలన్నారు. అశ్లీల నృత్యాలకు అనుమతులు లేవని ఎవరైనా అతిక్రమించి ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలకు గురవుతారని తెలిపారు. మండపం పరిసర ప్రాంతాల్లో మరియు నిమజ్జనం దగ్గర చిన్నపిల్లలను తీసుకెళ్ళ వద్దని సూచించారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని నిమజ్జనం నిమిత్తం వెళ్ళే ప్రతి వాహనానికి రికార్డు ఖచ్చితంగా ఉండాలన్నారు. కుల మతాలకు అతీతంగా పండుగను సంతోషంగా జరుపుకోవాలని వారుకోరారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఆన్లైన్లో అప్లోడ్ చేసిన తర్వాత వారి డీటెయిల్స్ తో పాటు ఒక క్యూఆర్ కోడ్ ఏర్పాటుచేసి ఆ క్యూ ఆర్ కోడ్ ను ప్రతి మండపం దగ్గర పెట్టాలని సూచించారు. నివినాయక ఉత్సవాలకు అనుమతుల కోసం ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ప్రత్యేకంగా ganeshutsav.net అనే వెబ్సైట్ ను ఏర్పాటు చేసింది. అనుమతులు కావాల్సిన వారు ఈ వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకోవలెను అని ఎస్ఐ శివప్రసాద్ తెలిపారు.

## మండపాలకు అనుమతులు తప్పనిసరి



దిల్లీ (జర్నలిస్ట్ ఫైల్)'ఆ సూచన నాకూ వర్తిస్తుంది'.. పెళ్లిపై రాహుల్ గాంధీ సరదా వ్యాఖ్యలు

తన పెళ్లి విషయంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సరదా వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై ఆర్జేడీ అధ్యక్షుడు లాలూప్రసాద్ యాదవ్ తో మాటామంతీ కొనసాగుతోందని తెలిపారు. 'ఓటర్ అధికార్ యాత్ర'లో భాగంగా బిహార్‌లోని అరారియాలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్, రాహుల్ గాంధీ మధ్య ఈమేరకు సంభాషణ సాగింది.

సమావేశంలో భాగంగా తేజస్వీ యాదవ్ మాట్లాడుతూ.. కేంద్రమంత్రి, ఎల్‌జేపీ (రామ్‌విలాస్) నేత చిరాగ్ పాసవాన్ ఇక పెళ్లి చేసుకోవాలంటూ సూచించారు. ఈ క్రమంలోనే పక్కనే కూర్చున్న రాహుల్ గాంధీ వెంటనే మైక్ అందుకుని.. 'ఈ సూచన నాకూ వర్తిస్తుంది.' అని వ్యాఖ్యానించారు. 'ఇదే విషయాన్ని మా నాన్న ఎప్పటినుంచో చెబుతున్నారు కదా' అని తేజస్వీ బదులిచ్చారు. 'అవును. దీనిపై ఆయనతో చర్చలు కొనసాగుతున్నాయి' అని రాహుల్ బదులిచ్చారు. ఈ సరదా సంభాషణతో అక్కడ నవ్వులు విరబూశాయి.

రాహుల్ గాంధీ పెళ్లిపై రెండేళ్ల క్రితం పట్నాలో లాలూప్రసాద్ యాదవ్ తనదైన శైలిలో నవ్వులు పూయించిన సంగతి తెలిసిందే. "మా మాట విను.. పెళ్లి చేసుకో. మేమంతా నీ బరాత్‌కు రావాలనుకుంటున్నాం. వివాహానికి విముఖత చూపుతుండటంతో మీ అమ్మ (సోనియా గాంధీ) ఆందోళన చెందుతోంది" అని వ్యాఖ్యానించారు. తాజా సమావేశంలో ఇదే విషయాన్ని రాహుల్ ప్రస్తావనకు తీసుకొచ్చినట్లు సమాచారం.

# పారదర్శక పాలనకు సరికొత్త నిర్వచనం: మంత్రి సత్యకుమార్



అమరావతి (జర్నలిస్ట్ ఫైల్): ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ బాధ్యతలు చేపట్టిన తరువాత రాష్ట్ర వైద్యరంగానికి నూతన దిశా నిర్దేశం లభించిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యుల సంఘం అభిప్రాయపడింది. ఆయన సమర్థవంతమైన పనితీరు, ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంతో ముందుకు సాగుతున్న తీరు ప్రశంసనీయం అని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా. డి. జయధీర్, ప్రధాన కార్యదర్శి డా. రమేష్ ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. గత కొన్నేళ్లుగా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) నియామకంలో నిబంధనలను పక్కన పెట్టి జూనియర్లకు అదనపు బాధ్యతలు అప్పగిస్తున్న పరిస్థితికి మంత్రి సత్యకుమార్ అడ్డుకట్ట వేశారని పేర్కొన్నారు. నిబంధనలకు అనుగుణంగా సీనియార్టీ ఆధారంగా డీఎంఈ నియామకం చేపట్టాలని ఆయన తీసుకున్న నిర్ణయం పారదర్శక పాలనకు నిదర్శనమని ప్రభుత్వ వైద్యుల సంఘం కృతజ్ఞతలు తెలిపింది. దీనిలో భాగంగా సీనియార్టీ జాబితా కోరుతూ డీఎంఈ కార్యాలయం సర్క్యులర్ జారీ చేయడాన్ని వారు స్వాగతించారు.

అదేవిధంగా, బోధనా వైద్యులు ముక్త కంఠంతో వ్యతిరేకిస్తున్న, ఆర్థిక శాఖ సైతం తిరస్కరించిన టీచింగ్ డాక్టర్ల పదవీ విరమణ వయసు పెంపు ప్రతిపాదనలు సైతం నిలిపి వేయించినందుకు ప్రభుత్వ వైద్యుల సంఘం మంత్రి సత్యకుమార్‌కు ధన్యవాదాలు తెలిపింది.

పేదలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో మంత్రి సత్యకుమార్ కృషి చేస్తున్నారని, ఆ లక్ష్య సాధనలో ప్రభుత్వ వైద్యులు అంకితభావంతో పనిచేసేందుకు సంఘీభావం తెలుపుతున్నారని పేర్కొన్నారు. పేదలకు నాణమైన వైద్య సేవలను చేరువ చేయాలనే మంత్రి సత్యకుమార్ లక్ష్య సాధనలో ప్రభుత్వ వైద్యుల సంఘం వారధిగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు.

బోధనా ఆసుపత్రుల్లో వైద్య సేవల బలోపేతానికి మంత్రి సత్యకుమార్ ప్రవేశపెట్టిన 30 పాయింట్ల విధానం ఫలితంగా గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని 173 సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాల పెంపు కారణంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీ, ఐపీ సేవలు పెరిగి, ప్రజలు ప్రభుత్వ వైద్యసేవలపై విశ్వాసం పెంచుకున్నారని వివరించారు. ప్రజల ప్రశంసలు అందుతున్న ప్రభుత్వ వైద్యానికి, వైద్యసేవలకు తోడ్పాటు, ప్రోత్సాహం అందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్ కృషే ప్రధాన కారణం" అని ప్రభుత్వ వైద్యుల సంఘం పేర్కొంది.

# ఎత్తిపోతలకు మరమ్మతులు





తాడేపల్లి(జర్నలిస్ట్ ఫైల్): మంగళగిరి శాసన సభ్యులు, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ సొంత నిధులతో తాడేపల్లి మండలం కుంచనపల్లి ఆంధ్రరత్న ఎత్తిపోతల పథకం పునర్జీవం సంతరించుకుంది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఈ పథకాన్ని పట్టించుకోలేదు. దీంతో మోటార్లు పనిచేయక సాగునీరు సమృద్ధిగా విడుదల కాలేదు. ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. గత ఐదేళ్లుగా ఎత్తిపోతలను గాలికి వదిలేసిన గత వైకాపా ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. ఆ సమయంలోనే పంట కాలువను మురుగు కాలువగా మార్చేసింది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే ఈ సమస్యపై మంత్రి లోకేష్ దృష్టిసారించారు. దీంతో ఈ ఏడాది ఆగస్టులో రైతులకు సాగునీటిని అందించాలని సంకల్పించారు. తీరా చూస్తే మోటార్లు పనిచేయకపోవడం, పంపింగ్ చేసే భారీ నీటి గొట్టాలు తుప్పుపట్టి శిథిల దశకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రి నారా లోకేష్ తన సొంత నిధులతో 150హెచ్పీ మోటార్లకు మరమ్మతులు చేయించడంతో పాటు నూతన పైపులు ఏర్పాటు చేయించారు. ఫలితంగా తాడేపల్లి మండలం కుంచనపల్లి, ప్రాతూరు,గుండిమెడ, చిర్రావూరు.

మంగళగిరి మండలం నూతక్కి, రామచంద్రపురం గ్రామాల పరిధిలో సుమారు 3600 ఎకరాలకు ఈ ఏడాది సమృద్ధిగా సాగునీరు విడుదల చేయనున్నారు. దీంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

# ఎమ్మెల్యే పుట్టాకు అభినందనలు



బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్ )శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం పూర్వ మఠాధిపతి గారి ధర్మపత్నినైన మారుతి మహలక్ష్మి మఠం యొక్క అభివృద్ధి కొరకు అత్యంత సానుకూల దృక్పథంతో ఉన్న ఎమ్మెల్యే సుధాకర యాదవ్ కి అభినందనలు తెలియచేసి మఠం అభివృద్ధి లో బాగంగా విద్య%ఎ%వైద్య మరియు సేవారంగాలలో కావలసిన వసతుల గురించి వారికి

మఠం ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రముగా విరాజిల్లడానికి మఠం ఆధ్వర్యంలో వేద పాఠశాల కొరకు ఒక ఎకరం స్థలంలో భవనాలు హాస్టల్ వసతి ఏర్పాటు చేయమనీ ఉద్యోగులకు వసతి గృహాల కొరకు ఒక 5 ఎకరాల స్థలం కేటాయించి భవన నిర్మాణం ఏర్పాటు చేయవలసినదిగా కోరాననీ పత్రికా ప్రకటన ద్వారా చెప్పారు.

అలానే ఇప్పటివరకు కేవలం ఆధ్యాత్మిక మార్గంలో ఉన్న మఠంను సేవారంగంలోకి తీసుకుని వెళ్లాలని పూర్వ మఠాధిపతులకు 2018 లో ఆలోచన కలిగినదనీ మఠంను విద్యా వైద్య సేవా రంగాలలో ప్రముఖ సంస్థగా తీర్చిదిద్దాలని పూర్వ మఠాధిపతులు తదుపరి మఠాధిపతులుగా ఎంపిక చేసి మఠం ఆచార వ్యవహారాలలో శిక్షణ ఇస్తున్న సమయంలో శ్రీ గోవింద స్వామికి మార్గదర్శనం చేసి దశ దిశ నిర్దేశించారనీ చెప్తూ

ఈ బృహత్కార్యం సాకారం అవడానికి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మార్గంలో పయనిస్తున్న పూజనీయులు శ్రీఅచలానంద ఆశ్రమం పీఠాధిపతులు శ్రీ విరజానంద స్వామి ఈశ్వరి మాత పీఠాధిపతులు శ్రీ వీర శివ కుమార్ స్వామి గార్ల సూచనలతో మార్గదర్శనంతో ఎమ్మెల్యే పుట్టా నాయకత్వంలో ముందుకు వెళ్ళాలనే అభిలాష వ్యక్తం చేశాననీ

అభివృద్ధి కార్యక్రమాలలో బాగంగా తక్షణం 5వ తరగతి వరకు పాఠశాల ఏర్పాటు చేయుటకు తరగతి గదులు వసతి గృహాలు ఏర్పాటు చేయాలనీ తరువాత దశలో 10 వ తరగతి వరకు విస్తరించాలనీ ఈ పాఠశాలకు అనుబంధంగా అనాథ పిల్లల శరణాలయం ఏర్పాటు చేయాలనీ ఒ క ✓ ఆసుపత్రి నిర్మాణం చేయాలనీ, దానిని తదుపరి కనీసం 20 బెడ్ ల ఆసుపత్రిగా మార్చాలనీ దానికి 5 ఎకరాల స్తలం కేటాయింపు చేసి, భవనాలు మౌలిక వసతుల ఏర్పాటు చేయాలనీ వృద్ధ శరణాలయాలు ఏర్పాటు చేయాలనీ,దీని కొరకు 10 ఎకరాల స్తలం కేటాయించి తక్షణం 300 మంది వృద్ధుల కొరకు భవనాలను కాంపౌండ్ వాల్ మౌలిక వసతులు ఏర్పాటు చేయాలనీ దశల వారీగా దానిని 3 ఏళ్లలో 1000 మందికి 10 ఏళ్లలో 5000 మందికి విస్తరించాలనీ ఈ వసతుల కొరకు గ్రామ శివారులలో 10 ఎకరాల స్తలం కేటాయించి శాశ్వత భవనాలు ఏర్పాటు చేయాలనీ కొండ మీద స్వామి వారి విగ్రహం 100 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసి చుట్టూ 200 ఎకరాల స్థలంలో పర్యావరణంకు ఏ మాత్రం ఇబ్బంది లేకుండా కాటేజీలు నిర్మించి కాంపౌండ్ లో జింకల పార్క్ నెమళ్ల పార్క్ పక్షి విహార కేంద్రాలు మరియు మినీ జూ ఏర్పాటు చేయాలనీ. మఠం విద్యుత్ అవసరాల కొరకు 200 నుంచి 300 %ఖఔ% సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలనీ

యాత్రికులను మఠం యొక్క యాత్ర స్థలాలను చూపించుటకు మల్లె పల్లి నుంచి మఠంకు నిరంతరం ఇవి నడవడానికి 2 విద్యుత్ బ స్ ్ ల ఏర్పాటు చేయాలనే మఠంలో కోతుల బెడదను అరికట్టడానికి ఆలయం ప్రాంగణం సత్రాలు 4 రోడ్ల కూడలి వరకు పరిసర ప్రాంతం మొత్తం 30 లేదా 40 అడుగుల ఎత్తులో స్టెయిన్లెస్ స్టీల్ మేస్ ఏర్పాటు చేసి ఆ స్ట్రక్చర్ పై భాగంలో సోలార్ విద్యుత్ పలకలు ఏర్పాటు చేయాలనీ

ఆరాధన సమయంలో వర్షాల వలన ఎండ వలన తీవ్ర ఇబ్బందులు న్నాయనీ కావున మాడ వీధులు 4 రోడ్ల కూడలి వరకు పూర్తిగా వర్షం కొంచెం కూడా పడకుండా వ్యాపార సముదాయాల పై భాగం కవర్ చేస్తూ ఎండలో కూడా వ్యాపారస్తులకి నీడను ఇచ్చే రీతిలో పూర్తి స్థాయిలో మంచి క్వాలిటీ స్టెయిన్ లెస్ స్టీల్ షెడ్ నిర్మాణం చేయాలనీ

ఈ ఏర్పాటు విశాల ప్రాంగణం ఉన్న పోలేరమ్మ గుడి వద్ద కూడా ఏర్పాటు చేయాలనీ ఎమ్మెల్యే గారికీ ప్రతిపాదించినామనీ మారుతి మహాలక్ష్మి తెలియచేసారు.

# భారత్.. ట్రంప్‌ను సీరియస్‌గా తీసుకో..: నిక్కీహేలీ సూచన

అమెరికా: రష్యా నుంచి చమురు కొనుగోళ్ల విషయంలో ట్రంప్ లేవనెత్తిన అభ్యంతరాన్ని భారత్ సీరియస్‌గా తీసుకోవాలని అమెరికా రిపబ్లికన్ నిక్కీ హేలీ సూచించారు. భారత్‌కు మంచి మిత్రురాలిగా ఆమెకు పేరున్న విషయం తెలిసిందే. న్యూదిల్లీ-వాషింగ్టన్ మధ్య తాజా విభేదాలను ఉద్దేశించి ఆమె ఎక్స్‌లో పోస్టు చేశారు."రష్యా నుంచి చమురు విషయంలో ట్రంప్ లేవనెత్తిన అభ్యంతరాలను భారత్ సీరియస్‌గా తీసుకోవాలి. దాని పరిష్కారం కోసం వీలైనంత త్వరగా శ్వేతసౌధంతో కలిసి పనిచేయాలి. దశాబ్దాలుగా రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల మధ్య ఉన్న స్నేహం, విశ్వాసమే.. ప్రస్తుత ఒడుదొడుకులను దాటేం దుకు బలమైన పునాదిగా ఉపయోగపడుతుంది. వాణిజ్యంలో, రష్యా చమురుపై అభిప్రాయ భేదాలు వంటివి పరిష్కరించుకోవడానికి బలమైన చర్చలు, సంప్రదింపులు అవసరం. చైనాను ఎదుర్కోవడానికి అమెరికాకు న్యూదిల్లీలో మిత్రులు ఉండాలి అన్న అంశం చాలా ముఖ్యమైంది. దానిని ఏమాత్రం విస్మరించడకూడదు" అని ఆమె పోస్టు చేశారు.

ఆంక్షలు విధించి భారత్‌ను అమెరికా దూరం చేసుకోవడంపై నిక్కీ హేలీ గతంలో కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. చైనాను ఎదుర్కోవాలన్న వ్యూహాత్మక లక్ష్యాల సాధనకు ట్రంప్ నిర్ణయాలు విపత్కరంగా మారాయని ఇటీవల ఆమె పేర్కొన్నారు. ఇటీవల ఓ పత్రికకు రాసిన కాలమ్‌లో ఆమె స్పందిస్తూ "ప్రపంచంలో ఆరోవంతు జనాభాకు కేంద్రం భారత్. అత్యంత యువ జనాభాతో చైనాను దాటేసింది. మరోవైపు డ్రాగన్ జనాభాలో వృద్ధుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థ భారత్ " అని పేర్కొన్నారు.

మరో వైపు భారత్ లాంటి మిత్రదేశాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దూరం చేసుకోవడంపై మాజీ విదేశాంగ మంత్రి జాన్ కెర్రీ కూడా ఆందోళన వ్యక్తం చేశారు. నిజమైన దౌత్య ప్రయత్నాలు జరగకుండా, అల్టిమేటంలు జారీ చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు. భారత్, అమెరికా మధ్య పోరు దురదృష్టకరమని అభివర్ణించారు. "అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత ప్రధాని మోదీ మధ్య ఈ పోరాటం దురదృష్టకరం. సాధారణ వ్యాపార విధానంలో నిజమైన దౌత్య ప్రయత్నం లేకుండా గొప్ప దేశాలు ఎల్లప్పుడూ ప్రజలకు అల్టిమేటంలు ఇవ్వడం ద్వారా గొప్పతనాన్ని ప్రదర్శించవు. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా పాలనలో చర్చలు పరస్పర సహకారం, గౌరవం ద్వారా జరిగాయి. కానీ ఇప్పుడు కొంచెం ఎక్కువ ఆదేశాలు, ఒత్తిడితో జరుగుతున్నాయి" అని జాన్ కెర్రీ తెలిపారు.

రష్యా నుంచి భారత్ చమురు దిగుమతి చేయడంపై అమెరికా తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఉక్రెయిన్ యుద్ధానికి ఈ చమురు సొమ్ము ఉపయోగపడుతోందని.. భారత్ అవసరం వెతుక్కోని వ్యాపారం చేస్తోందని ట్రంప్ సలహాదారుడు పీటర్ నవారో తీవ్ర ఆరోపణలు చేశారు. ట్రంప్ 25శాతం పెనాల్టీలను భారత్ దిగుమతులపై విధించారు. ట్రంప్ కార్యవర్గం కీలక నాయకులు న్యూదిల్లీపై తరుచు నోటికొచ్చినట్లు ఆరోపణలు చేస్తున్నారు.

## అమర్ జవాన్ పేరుతో వీధి పేరుగా నామకరణం



బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్) ఇటీవల కాలంలో చతిస్గడ్ రాష్ట్రం నారాయణపూర్ లో మావోయిస్టుల బాంబు బ్లాస్ట్ లో వీరమరణం పొందిన కొడవటికంటి రాజేష్ గారి పేరు మీదగా పాపిరెడ్డి పల్లె గ్రామంలో నివసిస్తున్న వారి వీధికి కేంద్ర పారా మిలిటరీ బలగాల అధికారులు మరియు కడప జిల్లా గౌరవ కలెక్టర్ గారి ఆదేశాల మేరకు లి"అమరవీరుడు కొడవటి కంటి రాజేష్ గారి వీధి"లి అని నామకరణం చేసిన బోర్డు ను నేడు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో బ్రహ్మం గారి మఠం తహసిల్దార్ కార్తీక్ డిప్యూటీ తహశీల్దార్ జాన్సన్ ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి సోమిరెడ్డి పల్లె సహకార బ్యాంకు చైర్మన్ ఎల్లటూరు సాంబశివారెడ్డి పూజ శివయ్య యాదవ్ మండల తెలుగు యువత అధ్యక్షులు సన్నపురి శ్రీనివాసులు మేకల సుధాకర్ గంగరాజు పాల్గొన్నారు.

## భార్యను ముక్కలు చేసి మూసీలో పడేశాడు



హైదరాబాద్ (జర్నలిస్ట్ ఫైల్): మీర్‌పేటలో ఆర్మీ మాజీ ఉద్యోగి గురుమూర్తి తన భార్యను అత్యంత క్రూరంగా చంపిన ఘటన మరువక ముందే మరో దారుణం చోటు చేసుకుంది. భార్యను చంపి మృతదేహాన్ని ముక్కలు చేసి మూసీలో పడేసి భర్త మిస్సింగ్ నాటకమాడాడు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి పీఎస్ పరిధిలోని బోడుప్పల్‌లో ఈ దారుణ ఘటన చోటు చేసుకుంది. ఈ కేసు వివరాలను మల్కాజిగిరి డీసీపీ పద్మజ మీడియాకు వివరాలు వెల్లడించారు.

వికారాబాద్ జిల్లా కామారెడ్డిగూడకు చెందిన స్వాతి (25), మహేందర్ ఏడాదిన్నర క్రితం ప్రేమవివాహం చేసుకొని బోడుప్పల్‌లో నివాసం ఉంటున్నారు. గత కొంతకాలంగా వీరిమధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈనెల 23న సాయంత్రం పథకం ప్రకారం మహేందర్‌రెడ్డి తన భార్య స్వాతిని కొట్టి బెడ్ మీద పడేశాడు. ఆమె అపస్మాకర స్థితిలోకి వెళ్లిన తర్వాత యాక్సా బ్లేడ్‌తో తల, మొండెం, కాళ్లు, చేతులు వేరు చేశాడు. రాత్రి సమయంలో బయట పెట్రోలింగ్ ఉండటంతో ఎవరికీ అనుమానం రాకుండా చిన్న చిన్న కవర్లలో ముక్కలు తీసుకెళ్లి మూసీ నదిలో పడేశాడు. తల ఒక సారి, కాళ్లు ఒకసారి, చేతులు ఒకసారి ఇలా మూడు సార్లు మూసీ వద్దకు వెళ్లి విసిరేశాడు. శవాన్ని మాయం చేసేందుకు అన్ని విధాలా ప్రయత్నించాడు. ఇదంతా కప్పిపుచ్చేందుకు మరదలు చంద్రకళకు ఫోన్ చేసి స్వాతి కనిపించడం లేదని చెప్పాడు. వీళ్లిద్దరు ఎప్పుడూ గొడవ పడుతుంటారనే అనుమానంతో అసలు ఏం జరిగిందో చూడాలని చంద్రకళ ఈవిషయాన్ని దిల్‌సుఖ్‌నగర్లో ఉంటున్న తన మేనమామ గోవర్ధన్‌రెడ్డికి చెప్పింది. మహేందర్‌రెడ్డికి ఇంటికి ఆయన వెళ్లగా అతనికి కూడా తన భార్య స్వాతి కనిపించడం లేదని చెప్పాడు. దీంతో ఇద్దరూ కలిసి శనివారం రాత్రి ఉప్పల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. బోడుప్పల్ బాలాజీహిల్స్ మేడిపల్లి పీఎస్ పరిధిలోకి వస్తుందని ఉప్పల్ పోలీసులు అక్కడికి పంపించారు. ఫిర్యాదు తీసుకునే క్రమంలో మేడిపల్లి పోలీసులు మహేందర్‌రెడ్డిని పలు మార్లు ప్రశ్నించడంతో .. భార్య స్వాతిని చంపింది తానేని నేరం అంగీకరించాడు.

**కులాంతర వివాహంతో మనస్పర్థలు..** : వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఫోరెన్సిక్ నిపుణులు, క్లూస్ టీమ్ సాయంతో ఆధారాలు సేకరించారు. ఇవాళ ఉదయం మహేందర్‌రెడ్డి ఇంటికి పోలీసులు వెళ్లి చూసే సరికి కేవలం మొండెం మాత్రమే మిగిలింది. మొండేనికి డీఎన్‌ఏ పరీక్షలు నిర్వహిస్తున్నారు. నిందితుడు పోలీసుల అదుపులోనే ఉన్నాడని, కేసుకు సంబంధించిన సాంకేతిక ఆధారాలన్నీ పకడ్బందీగా సేకరించిన తర్వాత ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తామని డీసీపీ తెలిపారు. "జీహెచ్‌ఎంసీ, ఎస్డీఆర్‌ఎఫ్ సిబ్బంది సాయంతో మహిళ శరీర భాగాల కోసం మూసీ నదిలో గాలిస్తున్నాం. కానీ, ఇప్పటి వరకు దొరకలేదు. స్వాతి, మహేందర్‌రెడ్డికి ఏడాదిన్నర క్రితం వివాహం జరిగింది. పెళ్లయిన రెండు నెలల నుంచే వీరిద్దరి మధ్య గొడవలు మొదలయ్యాయి. అప్పుడు కామారెడ్డిగూడలోనే ఉన్నారు. అక్కడ 498(ఎ) కేసు నమోదైంది. తర్వాత పోలీసులు కౌన్సిలింగ్ కూడా ఇచ్చారు. పెద్దల సమక్షంలో రాజీపడ్డారు. ఇంటర్ చదివిన మహేందర్‌రెడ్డి ర్యాపిడో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. స్వాతి కాల్ సెంటర్‌లో జాబ్ చేస్తోంది. ఇప్పటి వరకు జరిగిన దర్యాప్తులో నిందితుడు మహేందర్‌రెడ్డి ఒక్కడేనని తేలింది. స్వాతి హత్య క్షణికావేశంలో జరిగింది కాదు.. గతంలో నాలుగు సార్లు గొడవపడ్డారు. ఇద్దరి కులాలు వేరు కావడంతో ఇరు కుటుంబాలకు చెందిన వారి మధ్య మనస్పర్థలు ఉన్నాయి. దీంతో మహేందర్‌రెడ్డికి అతడి కుటుంబ సభ్యులు ఎవరూ సహకరించలేదు. మేం బాగానే ఉన్నాం..భోజనం చేశామని నిన్న రాత్రి కూడా స్వాతి ఫోన్ నుంచి ఆమె తల్లికి మెసేజ్ పంపాడు. 23వ తేదీ ఉదయం ఇద్దరి మధ్య ఏవిషయంలో గొడవ జరిగిందనేదానిపై ఆరా తీస్తున్నాం. పెళ్లయిన ఏడాదిన్నరలోనే నాలుగు సార్లు కౌన్సెలింగ్‌కు వెళ్లారు" అని డీసీపీ వివరించారు.

# సెక్యూరిటీ , క్లౌడ్ కంప్యూటింగ్ పై అవగాహనా సదస్సు




**మైలవరం, ఆగస్టు 24 (జర్నలిస్ట్ ఫైల్) :**

స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ ఎస్ సి ,ఎస్ టీ విద్యార్థిని, విద్యార్థులకు కౌన్సిల్ ఫర్ స్కిల్స్ అండ్ కంపిటెన్సెస్ ఇన్ కొలాబరేషన్స్ విత్ గవెర్నమెంట్ అఫ్ ఇండియా నీలీట్ వారు ఎమర్జింగ్ ఏరియాస్ అయిన సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా ఇంజనీరింగ్, వి ఎల్ ఎస్ ఐ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అనే అంశాల మీద ఉచిత ఆన్ లైన్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్స్ గురించి మరియు ఈ రోజుల్లో సైబర్ దాడుల గురించి విజ్ఞానం ఎంతో అవసరం, ఆ దాడులను ఎదుర్కొనుటలో విద్యార్థులు చైతన్యం పొందడం ఎంతో అవసరమైన ప్రక్రియ గురించి రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించిన వై.రామ్మోహనరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె అప్పారావు విద్యార్థునులనుద్దేశించి ఇటువంటి అవకాశాలను సద్వినియోగంచేసుకొని తమ కెరీర్ ను తీర్చిదిద్దుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ ఇండస్ట్రీ రిలేషన్స్ డా.వి.సూర్యనారాయణ , డా.బిరాంబాబు, ఈ.సి.ఈ, ప్రొఫెసర్, మరియు ఎస్ స, ఎస్ టీ విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డా. ఫై.విజయ్ కుమార్ కోఆర్డినేటర్గా వ్యవహరించారు.

## వృక్షశాస్త్ర విద్యార్థిని విద్యార్థుల క్షేత్ర పర్యటన



**మైలవరం, ఆగస్టు 24 (జర్నలిస్ట్ ఫైల్) :**

స్థానిక డాక్టర్ లక్కిరెడ్డి హనీమిరెడ్డి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, బీఎస్సీ వృక్షశాస్త్రం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు శనివారం విజయవాడలో వివిధ ప్రదేశాలను క్షేత్ర పర్యటన ద్వారా సందర్శించినట్లు కళాశాల వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్. జె. రాముడు తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఇళ్ళ రవి ఆదేశాల ప్రకారం విజయవాడలో గురునానక్ నగర్ విజయవాడ మున్సిపాలిటీ నర్సరీని సందర్శించి, ఆర్గానిక్ పద్ధతుల్లో మొక్కలు పెంచుకునే విధానాన్ని తిలకించారు. ఆర్గానిక్ కంపోస్ట్, వర్మి కంపోస్టును ఉపయోగించి వివిధ రకాల పూల మొక్కలు, పండ్ల మొక్కలు, మందు మొక్కలను పెంచుతున్నారు. విజయవాడ పి.బి సిద్ధార్థ కళాశాలను సందర్శించి అక్కడ జరుగుతున్న నేషనల్ సెమినార్ లో పాల్గొన్నారు. అనంతరం స్వరాజ్ మైదానంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించి, అంబేద్కర్ జీవిత విశేషాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అధ్యాపకురాలు శిరీష, మ్యాథ్స్ అధ్యాపకులు కె హరి బాబు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన




**మైలవరం, ఆగస్టు 24 (జర్నలిస్ట్ ఫైల్) :**

లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎస్ ఎస్ కే పాఠశాలలోని విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్ జీఏటి వైస్ చైర్మన్ కె.వి.ఆర్ జూనియర్ కళాశాల ప్రొఫెసర్ లయన్ డాక్టర్ యర్రం రెడ్డి గాంధీ మాట్లాడుతూ కష్టపడి , ప్రణాళిక బద్ధంగా చదివితే ఎంతటి కార్యాన్నైనా సాధించవచ్చు అన్నారు. చిన్న వయసు నుంచే క్రమశిక్షణ ఎంతో అవసరం అన్నారు. చదువుతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం పిఎస్టిలు చనుమోలు నాగభూషణం, శీలం రామిరెడ్డి, చలువాది హరీష్ కుమార్ గుప్తా, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జాస్తి వెంకటేశ్వరరావు, సీనియర్ లయన్ మెంబర్లు గొల్లపూడి వెంకటేశ్వరరావు, పి రాజారెడ్డి, కోయ శ్రీనివాసరావు, వివి లక్ష్మి, ఎస్ ఎస్ కే పాఠశాల కరస్పాండెంట్ గొల్లపూడి మోహన్ రావు,, సంగు రాంప్రసాద్, చారుగొండ్ల ప్రసాద్, ప్రసాద్ మాస్టారు, నాగ ప్రసాద్, గోపాల్ మాస్టారు, లక్ష్మీ గణేష్, ఆర్ శివకృష్ణ, అన్నా బత్తుల రాంబాబువిద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ నున్నలో ఉమ్మడి కృష్ణాజిల్లా సాఫ్టాల్ జట్ల ఎంపిక

**విజయవాడ స్పోర్ట్స్ , ఆగస్టు 24 (జర్నలిస్ట్ ఫైల్) :**

ఉమ్మడి కృష్ణాజిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 25 తేదీన విజయ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ నున్న నందు సీనియర్ మహిళ మరియు సబ్ జూనియర్ బాలబాలికల జట్ల ఎంపిక జరుగుతుంది అని జిల్లా సాఫ్ట్ బాల్ నిర్వహణ కార్యదర్శులు గమిడి సాంబశివరావు, గరికపాటి మారుతీలు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన మహిళల జట్టు ఈనెల 30, 31 తేదీల్లో పల్నాడు జిల్లా లో జరిగే అంతర్ రాష్ట్ర పోటీలో పాల్గొంటుంది.ఎంపిక అయినా సబ్ జూనియర్ బాల బాలికల జట్లు వచ్చే నెల విశాఖపట్నం, వాల్తేరు లో20,21,22 తేదీ లో జరగబోయే అంతర్రాష్ట్ర పోటీల్లో పాల్గొంటుంది. సబ్ జూనియర్1-1-2011 తర్వాత పుట్టిన వారై ఉండాలి.

# చెత్తే కదాని విసిరిపారేస్తే విష వలయమే






- విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగంతో మానవ మనుగడకే ముప్పు
- సీజనల్ వ్యాధులపై అవగాహన, అప్రమత్తం ముఖ్యం
- స్వీయ క్రమశిక్షణతో ఆరోగ్య ఆంధ్రను సాకారం చేద్దాం
- వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర దిశగా అడుగులేద్దాం
- భావితరాలకు ఆరోగ్యకర పర్యావరణాన్ని బహుమతిగా ఇద్దాం
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, ఆగస్టు 24 (జర్నలిస్ట్ ఫైల్) :**

వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి ఆరోగ్య ఆంధ్ర తొలి సోపానమని.. ఇష్టానుసారం ప్లాస్టిక్‌ను వినియోగించడంతో పాటు ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తే అది తిరిగి తిరిగి మనచుట్టూ విష వలయంగా ఏర్పడుతుందని.. అందుకే ప్రతిఒక్కరూ స్వీయ క్రమశిక్షణతో స్వచ్ఛాంధ్ర సంకల్పంలో భాగస్వాములమవుదామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శనివారం నందిగామ నియోజకవర్గం, వీరులపాడు మండలం, జయంతి గ్రామంలో జిల్లా పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర (ఎస్ఏఎస్ఏ) కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. తొలుత స్థానిక మహాత్మాగాంధీ పార్కులో గ్రామ సర్పంచ్ మారపాక మహాలక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మొక్కలు నాటిన అనంతరం మహిళా, శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యం, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిశు వికాసం- అంగన్వాడీ కేంద్రాల సేవలు, సీజనల్ వ్యాధులపై అవగాహన, దోమల నియంత్రణ చర్యలు, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల ద్వారా ఉత్పత్తి చేసిన వర్మీ కంపోస్టు స్టాళ్లను పరిశీలించారు. అనంతరం ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతి నెలా ఒక్కో థీమ్‌తో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహి స్తోందని, ఈ నెల సీజనల్ హైజీన్ (వర్షాకాల శుభ్రత) ఇతివృత్తంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వ్యక్తిగత శుభ్రత, ఇంటి శుభ్రత, పరిసరాల శుభ్రతపై ప్రతిఒక్కరూ దృష్టిసారించి సమష్టి భావనతో అడుగులేస్తే ఆరోగ్య ఆంధ్ర, ఆరోగ్య భారత్ సాకారమవు తుందన్నారు. భావితరాలకు ఆరోగ్యకర పర్యావరణాన్ని బహుమతిగా ఇద్దామని పేర్కొన్నారు. చెత్తను సరైన విధంగా వేరుచేసి ఇవ్వడం, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల ద్వారా ఉత్పత్తి అయ్యే వర్మీ కంపోస్టును వినియోగించడం, డ్రెయిన్లను క్లీన్‌గా ఉంచడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండటం వంటి వాటిలో భాగస్వాములుకావాలన్నారు. వర్షాకా లంలో కలిగే అనారోగ్య సమస్యలు, ఆ సమస్యల బారినప డకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పెంచుకొని, దోమలు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలన్నారు. డెంగీ, మలేరియా వంటి విష జ్వరాల బారినపడకుండా మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

### స్వచ్ఛమైన మనసులకు సత్కారం

కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర సెల్ఫీ స్టాండ్‌లో కలెక్టర్ లక్ష్మీశ ఫొటో దిగారు. తడి చెత్త, పొడి చెత్తను సరైన విధంగా వేరుచేసి ఇస్తూ ఆదర్శంగా నిలుస్తున్న గ్రామానికి చెందిన పది మంది మహిళలకు సర్టిఫికెట్లు ప్రదానం చేసి, పూల మొక్కలను బహూకరించారు. అదేవిధంగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తున్న సిబ్బందిని, ఆశా కార్యకర్తలను సత్కరించారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పెంపొదిస్తూ గ్రామంలో చేసిన ర్యాలీలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. గ్రామ ప్రజలు అధిక ఆదాయాలు ఇచ్చే ఉద్యాన పంటల సాగుపైనా దృష్టిపెట్టాలని.. ఉపాధి హామీ పథకం సహాయంతో ఉద్యాన పంటలను ఉచితంగా చేపట్టి ఆర్థిక సాధికారత దిశగా అడుగులేయాలని సూచించారు. జయంతి గ్రామం రాష్ట్ర ప్రభుత్వ స్వచ్ఛాంధ్ర అవార్డును కూడా కైవసం చేసుకునేలా సమష్టిగా కృషిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమానికి హాజరైన వారితో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, డీపీవో పి.లావణ్యకుమారి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ప్రత్యేక అధికారి పి.ఎం.సుభాని, ఎంపీటీసీ సత్యనారాయణరెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ భరత్‌రెడ్డి, జిల్లా మలేరియా అధికారి డా. మోతిబాబు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత ప్రతీ ఒక్కరి జీవితంలో భాగం కావాలి





- ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు తగ్గాయి
- పరిసరాల పరిశుభ్రత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నాయి: మంత్రి పార్థసారథి

**అగిరిపల్లి, ఆగస్టు 24 (జర్నలిస్ట్ ఫైల్) :**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు తగ్గాయని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా అగిరిపల్లి మండలం శోభనాపురం శివారు బొద్దానపల్లి పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో వీధులను శుభ్రం చేసి, డ్రైన్లలో పూడికను తొలగించారు. అనంతరం జిల్లాపరిషత్ హై స్కూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి పార్థసారధి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ వ్యాధులకు మూలం అపరిశుభ్ర వాతావరణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏటా 25 వేల కోట్ల రూపాయలకు పైగా ప్రజారోగ్య పరిరక్షణకు ఖర్చు చేస్తున్నదన్నారు. వ్యాధుల మూలంగా ప్రజలు ఆర్థికంగా నష్టపోవడమే కాక, శారీరకంగా కూడా బలహీనులవుతారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాధులు వచ్చిన తరవాత చికిత్స కన్నా వ్యాధులు రాకుండా నివారణకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యే లు అందరూ స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ్ దివస్ కార్యక్రమంలో పాల్గొని ప్రజలలో పరిశుభ్రతపై చైతన్యం తీసుకువస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిలుపు మేరకు ప్రతీ నెలలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా గత జనవరి నెల నుండి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ చేపడుతున్నారని, మార్పు ఎప్పుడూ ఒక్క రోజుతో రాదని, ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంతో రాష్ట్రంలో ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు గతంలో తక్కువగా నమోదయ్యాయని, ఇది ఒక మంచి శుభ పరిణమన్నారు. పరిసరాల అపరిశుభ్రంగా, డ్రైనేజీలలో మురుగునీరు నిల్వ కారణంగా దోమలు వ్యాప్తిచెంది మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ వంటి విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. పరిశుభ్రత ప్రతీ ఒక్కరి జీవితంలో భాగంగా కావాలని, ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించినప్పుడే వ్యాధులు మన దరిచేరవని, అనారోగ్యానికి గురికానివారి జీవిత కాలం పెరుగుతుందన్నారు. వ్యక్తిగత, పరిసర పరిశుభ్రల గురించి కరోనా మనకు ఒక గుణపాఠం నేర్పిందన్నారు. పెన్షన్లకు ఏటా 34 వేల రూపాయలు ఖర్చు చేస్తున్నామని, అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ పెన్షన్ అందించడం ప్రభుత్వ ఉద్దేశ్యమని, అదే సమయంలో దొంగ సర్టిఫికెట్లతో పెన్షన్ లబ్దిని పొందే అనర్హులను తొలగించడం కూడా ఆవశ్యకమన్నారు. రాష్ట్రంలో. 65 లక్షల మంది విభిన్న ప్రతిభా వంతులకు పెన్షన్లు అందిస్తున్నామని, సంబంధించి కొంత మంది దొంగ సర్టిఫికెట్లతో పొందుతున్నారని, వారిని గుర్తించేందుకు పరిశీలన కార్యక్రమం చేపట్టామన్నారు. రెండవసారి పరిశీలనకు ఇప్పటివరకు 5. 10 లక్షల మందికి నోటీసులు జారీ చేయగా 4. 75 లక్షల మంది పరిశీలనకు హజారయ్యారని, మిగిలినవారు ఎన్నిసార్లు నోటీసీలు ఇచిన్నప్పటికీ హాజరుకావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావిస్తున్నదని, గతంలో ఎన్నడూ లేనివిధంగా, దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయనివిధంగా రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంతో పోల్చితే తమ ప్రభుత్వం సంక్షేమానికి అధిక మొత్తం ఖర్చు చేస్తున్నదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు మీద నమ్మకంతో ఎంతో మంది పెట్టుబడిదారులు రాష్ట్రంలో లక్షల కోట్లతో పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తున్నారన్నారు. వీటి ద్వారా రాష్ట్ర అభివృద్ధి పథంలో నిలవడమేకాక, రాష్ట్రంలోని యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. తమ ప్రభుత్వ 5 ఏళ్ల కాలంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఈ విధమైన అభివృద్ధి జరిగిపోతే సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతం చేయవచ్చన్నారు. రాష్ట్రంలో ఏర్పాటుచేయనున్న క్వాంటం వాలీ ద్వారా రాష్ట్రంలో లక్షలాది ఉద్యోగాలు కల్పన జరుగుతున్నదన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రతీ నెల 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపడుతు న్నామన్నారు. పాఠశాలల్లోని విద్యార్థులను వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగం కారణంగా కలిగే దుష్పరిణామాలను తెలియజేస్తున్నామన్నారు. అనంతరం బొద్దన్నపల్లి లోని పారిశుద్ధ్య కార్మికులు సీతారాంబాబు, పేరంటమ్మ లను మంత్రి దుశ్శాలువా, పూలమాలతో సన్మానించి, తన స్వంత నగదు రూ.7వేల బహుమతిగా అందించారు. వాటితో పాటు పండ్లను అందించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు చేతుల పరిశుభ్రత విధానంను ప్రదర్శిం చారు. ముందుకు జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆంధ్రకేసరి టంగు టూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబసభ్యులకు ప్రమాద భీమా సొమ్మును మంత్రి అందించారు. అనంతరం సభికులతో పారిశుద్ధ్య ప్రతిజ్ఞను మంత్రి చేయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్, ఎంపిడిఓ భార్గవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యామిని కృష్ణప్రియ, స్థానిక ప్రముఖులు వేణు, పాల్గొన్నారు.

# ట్రంప్ విధానాలతో యుఎస్ కర్షకుల కన్నీళ్లు!





## అమెరికా టారిఫ్‌లతో ప్రత్యామ్నాయాలు వెదుకుతున్న దేశాలు

### భారత్-చైనా-రష్యా స్నేహబంధం శాపమైందా?

**న్యూయార్క్, ఆగస్టు 24 :** అగ్రరాజ్యం అమెరికా అనుసరిస్తున్న సుంకాల విధానం ఇప్పుడు అదే దేశానికి ఆర్థికంగా నష్టాన్ని కలిగిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ప్రపంచ వాణిజ్యంపై తన ఆధిపత్యాన్ని నిలుపుకోవడానికి అమెరికా విధించిన టారిఫ్‌లు, ఇతర దేశాలను తమకు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కోవడానికి ప్రేరేపించాయి. ఫలితంగా అమెరికా క్రమంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ఒంటరిగా మిగిలిపోతున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఓవైపు యూరోపియన్ దేశాలు తమ రక్షణ సామర్థ్యాలను పెంచుకోవడానికి ప్రయత్నిస్తుండగా.. మరోవైపు బ్రిక్స్ దేశాలైన బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికాలు అమెరికాపై ఆధారపడకుండా పరస్పర వాణిజ్య సంబంధాలను పటిష్టం చేసుకుంటున్నాయి.

**సోయాబీన్ వ్యాపారం.. అమెరికన్ రైతులు ఆవేదన**

ఈ అంతర్జాతీయ వాణిజ్య మార్పులకు సోయాబీన్ వ్యాపారం ఒక చక్కని ఉదాహరణగా నిలిచింది. అమెరికా ప్రపంచంలో రెండో అతిపెద్ద సోయాబీన్ ఉత్పత్తిదారు కాగా, చైనా అతిపెద్ద కొనుగోలుదారు. గతంలో చైనా అమెరికా నుంచి భారీగా సోయాబీన్ కొనుగోలు చేసేది. కానీ అమెరికా టారిఫ్ యుద్ధం ప్రారంభించిన తర్వాత.. చైనా తన కొనుగోలు విధానాన్ని మార్చుకుంది. ఇటీవల నివేదికల ప్రకారం.. చైనా సెప్టెంబరు-అక్టోబరు నెలల కోసం అమెరికా నుంచి ఒక్క టన్ను సోయాబీన్‌నుకూడా కొనుగోలు చేయడానికి ఒప్పందం చేసుకోలేదు. జూలైలో కూడా చైనా దిగుమతులు చాలా తక్కువగా ఉన్నాయి. తమవంట అమ్ముడుపోక అమెరికాలోని సోయాబీన్ రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారి స్వయంగా అధ్యక్షుడు దొనాల్డ్ ట్రంప్‌నకు లేఖరాసి, చైనా వంటి అతిపెద్ద కొనుగోలుదారుని కోల్పోతే బతకడం కష్టమని హెచ్చరించారు.

**బ్రిక్స్ కూటమి ప్రభావం..**

బ్రిక్స్‌దేశాలు ఇప్పుడు ఆర్థిక సహకారాన్ని పెంచుకుటూ అమెరికాపై ఆర్థిక ఒత్తిడిని పెంచుతున్నాయి. భారత్‌లోని చైనా రాయబారి షూ ఫెయ్‌హాంగ్ మాట్లాడుతూ.. అమెరికా బెదరింపు ధోరణిని అనుసరిస్తోందని, ఇలాంటి పరిస్థితుల్లో చైనా భారత్‌కు అండగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా.. రష్యా డిప్యూటీరాయబారి రోమన్ బాబుష్కిన్ మాట్లాడుతూ.. భారతదేశానికి అమెరికా మార్కెట్‌లో సమస్యలు ఎదురైతే.. రష్యా మార్కెట్ సిద్ధంగా ఉందని, భారత ఎగుమతులను స్వాగతిస్తామని తెలిపారు.


**బ్రెజిల్‌కు లాభం..**

చైనా ఇప్పుడు అమెరికాకు బదులుగా బ్రిక్స్ దేశమైన బ్రెజిల్ నుంచి సోయాబీన్ దిగుమతులు భారీగా పెంచుకుంది. గత నెలలో చైనా మొత్తం సోయాబీన్ దిగుమతుల్లో దాదాపు 90 శాతం బ్రెజిల్ నుంచి జరిగింది.

**భారత్-చైనా-రష్యా సంబంధాలు మెరుగుపడుతున్నాయా?**

అమెరికా విధానాల నేపథ్యంలో భారత్ కూడా తన వాణిజ్య సంబంధాలను విస్తరించుకుంటోంది. రష్యా నేతృత్వంలోని 'యూరేషియన్ ఎకనామిక్ యూనియన్'తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు ప్రారంభమయ్యాయి. అదేవిధంగా, భారత్-చైనా మధ్య గతంలో ఉన్న సరిహద్దు ఉద్రిక్తతలను తగ్గించుకుని, వాణిజ్య సంబంధాలను మెరుగుపరచుకోవడానికి అడుగులు పడుతున్నాయి.

చైనా అరుదైన ఖనిజాలు, ఎరువులు వంటి వ్యూహాత్మక వస్తువులను సరఫరా చేయానికి ముందుకు వచ్చింది. భారత ప్రభుత్వం కూడా చైనా వ్యాపార నిపుణులకు వీసా ఆంక్షలను సడలించే అవకాశం ఉంది. ఈ పరిణామాలు భారత్, రష్యా, చైనా మధ్య వాణిజ్య కూటమి బలపడుతోందనే సంకేతాలు ఇస్తున్నాయి. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఒక కొత్త శక్తిగా ఉద్భవిస్తున్నట్లు సూచిస్తుంది.



## భారత్‌లో అమెరికా రాయబారిగా సెర్గియో గోర్?

### ఈయన ట్రంప్‌కు సన్నిహితుడు!

**వాషింగ్టన్, ఆగస్టు 24 :** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలకమైన నిర్ణయం తీసుకున్నారు. తన సన్నిహిత సహాయకుడు, విధేయుడు అయిన సెర్గియో గోర్‌ను భారత్‌కు అమెరికా రాయబారిగా నియమిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ముఖ్యంగా భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై 50 శాతం సుంకాలను విధించాలన్న అమెరికా నిర్ణయం మరో నాలుగు రోజుల్లో అమల్లోకి రానుండగా.. ఈ ప్రకటన వెలువడంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. సెర్గియో గోర్ ఒక దశాబ్దానికి పైగా డొనాల్డ్ ట్రంప్‌కు విధేయుడిగా పని చేస్తున్నారు. ట్రంప్ 2016 అధ్యక్ష ఎన్నికల ప్రచారంలోనూ, ఆ తర్వాత ఆయన పరిపాలనలోనూ గోర్ కీలకపాత్ర పోషించారు. ప్రస్తుతం కూడా ఆయన వైట్‌హౌస్‌లో ప్రెసిడెన్షియల్ పర్సనల్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ పదవిలో భాగంగానే దేశ వ్యాప్తంగా ప్రభుత్వ విభాగాల్లో ట్రంప్ ఆలోచనలకు అనుగుణంగా 'అమెరికా ఫస్ట్' సిద్ధాంతాన్ని సమర్థించే దాదాపు 4,000 మందిని రికార్డు సమయంలో నియమించారు. ఫలితంగా ఫెడరల్ ప్రభుత్వ శాఖలు, ఏజెన్సీల్లోని 95 శాతం ఉద్యోగాలను భర్తీ చేశారు. అలాగే ట్రంప్‌నకు సంబంధించిన పుస్తకాలను ప్రచురించడం, ఆయన తరఫున ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం వంటి పనులను కూడా గోర్ పర్యవేక్షించారు. గోర్ పట్ల తనకున్న నమ్మకాన్ని ట్రంప్ స్వయంగా ఒక ప్రకటనలో వెల్లడించారు. 'ప్రపంచంలో అత్యధిక జనాభాఉన్న ప్రాంతంలో నా అజెండాను అమలు చేయగల వ్యక్తి నాకు కావాలి.

నేను పూర్తిగా విశ్వసించగలిగే వ్యక్తిగా సెర్గియో గోర్‌ను నియమిస్తున్నాను' అని ట్రంప్ పేర్కొన్నారు. ఇది చూస్తుంటేనే ఆయన ట్రంప్‌నకు ఎంత నమ్మకస్తుడో అర్థం అవుతోంది. అయితే అలాంటి నమ్మకమైన వ్యక్తినే తాజాగా ట్రంప్ భారత్‌కు అమెరికా రాయబారిగా ప్రకటించారు.



## ధర్మస్థల కేసులో తప్పుదోవ పట్టించేవారిపై కఠిన చర్యలు

### కర్ణాటక డి.సిఎం శివకుమార్

**బెంగళూరు, ఆగస్టు 24 :** కర్ణాటకలోని పుణ్యక్షేత్రమైన ధర్మస్థలంలో వందలమృతదేహాలను తానే పూడ్చి పెట్టానని ప్రకటించుకున్న పారిశుధ్య కార్మికుడు భీమాను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ స్పందించారు. రెండు దశాబ్దాలుగా 'హత్యలు, అత్యాచారాలు,ఖననాలు' జరిగినట్లు తప్పుడు ఫిర్యాదు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని డిప్యూటీ సిఎం వెల్లడించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఈ కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది. తాజాగా ఈ కేసులో తప్పుడు ఫిర్యాదు చేసిన వ్యక్తిని అరెస్టు చేసిన విషయంపై ప్రశ్నించగా తను మాట్లాడిన తర్వాతే బిజెపి నేతలు ఈవిషయంపై మాట్లాడుతున్నారని అన్నారు. ధర్మస్థల దేవాలయం, సంస్థలకు నాయకత్వం వహిస్తున్న కుటుంబం సిఎం సిద్ధరామయ్యను కలిసి దర్యాప్తును స్వాగతించినట్లు తెలిపిన విషయాన్ని చెప్పారు. ఈ కేసులో తప్పుదోవ పట్టించిన వారిపై కఠిన చర్యలు తప్పవని సిఎం, హోంమంత్రి తెలిపిన విషయాన్నితెలిపారు. తమ ప్రభుత్వం న్యాయం పక్షాన నిలబడుతుందని వ్యాఖ్యానించారు. మత రాజకీయాలు చేయాలనుకోవడం లేదని శివ కుమార్ అన్నారు. ధర్మస్థల ప్రతిష్టను దెబ్బతీసే కుట్ర జరిగిందని, దర్యాప్తులో నిజానిజాలు వెలుగులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు.

## నచ్చకపోతే మా ఉత్పత్తులు కొనకండి

### అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆంక్షలపై జైశంకర్ కౌంటర్



**న్యూఢిల్లీ, ఆగస్టు 24 :** రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు టారిఫ్‌లు విధించిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలుచేశారు. దేశ ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగానే తమ ప్రభుత్వం నిర్ణయాలు ఉంటాయని స్పష్టం చేశారు. భారత్‌తో ఏదైనా సమస్య ఉంటే ఇక్కడి ఉత్పత్తులను కొనుగోలు చేయాల్సిన అవసరం లేదన్నారు. రష్యా చమురు కొనుగోలు చేయడంవల్ల భారత్‌పై వస్తోన్న విమర్శల అంశాన్ని ప్రస్తావించారు. భారత్, అమెరికా వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతున్నాయి. అయితే మాకంటూ కొన్ని ప్రయోజనాలున్నాయి. వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది. మా రైతులు, చిన్న ఉత్పత్తిదారుల ప్రయోజనాలను రక్షించడమే మాకు ప్రధానం. దీనిపై మేం రాజీపడే ప్రసక్తేలేదు. వ్యాపార అజెండాతో సాగుతున్న అమెరికా యంత్రాంగానికి మద్దతిస్తున్న కొన్ని దేశాలు ఇతరులపై నిందలు వేసే ప్రయత్నం చేయడం హాస్యాస్పదం నిజంగా మీకు భారత్‌తో సమస్య ఉంటే మా చమురును, శుద్ధిచేసిన ఉత్పత్తులను కొనుగోలు చేయకండి అని జైశంకర్ అన్నారు. అంతేగాక ట్రంప్ అదనపు సుంకాలు ప్రకటించడానికి ముందే రష్యా చమురు అంశం గురించి అమెరికాతో తాము ఎలాంటి చర్చలు జరపలేదని వెల్లడించారు.

దేశ ప్రయోజనాలతో పాటు ప్రపంచ అవసరాలను దృష్టిలో ఉంచుకునే తాము మాస్కో నుంచి చమురును కొనుగోలు చేస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. 2022లో చమురు ధరలు భగ్గుమన్నాయి. దీంతో అంతర్జాతీయంగా ఆందోళన నెలకొంది. అప్పుడు రష్యా చమురును భారత్ కొనాలనుకుంటే అందులో ఎలాంటి అభ్యంతరం లేదని ప్రపంచవ్యాప్తంగా అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఎందుకంటే దానివల్లే చమురు ధరలు స్థిరీకరిస్తాయని అందరికీ తెలుసు అని జైశంకర్ వివరించారు. మాస్కోతో తాము వాణిజ్యం పెంచుకోవాలని అనుకుంటున్నట్లు విదేశాంగమంత్రి తెలిపారు. అయితే ఉక్రెయిన్, రష్యా యుద్ధంపై ఇప్పటికే తమ వైఖరి స్పష్టంగా తెలియజేశామని, ఆ దేశాల ఉద్రిక్తతలు త్వరగా చల్లారాలని ఆకాంక్షిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ట్రంప్ విదేశాంగ విధానం గురించి జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడిలా విదేశాంగ విధానం విధానాన్ని ఇంత బహిరంగంగా నిర్వహించిన ఏ అధ్యక్షుడిని గతంలో మనం చూడలేదు. ఒక్క భారత్ విషంలోనే కాదు. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాలతో ఆయన డీల్ చేస్తున్న విధానం అనాదిగా వస్తున్న సంప్రదాయ పద్ధతులకు చాలా దూరంగా ఉంది. ఇక, వాణిజ్య అంశాలతో పాటు వాణిజ్యేతర వ్యవహారాలకు టారిఫ్‌లను వినియోగించడం కాస్త కొత్తగా అనిపిస్తోంది అని కేంద్రం మంత్రి అన్నారు.

## పార్లమెంట్‌లో 'నంబర్ 1' చెట్టు.. భద్రతకు అడ్డు!



**న్యూఢిల్లీ.ఆగస్టు 24 :** పార్లమెంట్‌లో ఓ చెట్టు వివిఐపిల భద్రతకు సవాల్‌గా మారింది. గజ ద్వారం వద్ద ఉన్న ఆ వృక్షంతో భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో ఆ చెట్టును మరో చోటుకు మార్చేందుకు భద్రతా సిబ్బంది సన్నాహాలు ప్రారంభించారు. కొత్త పార్లమెంట్ భవనం లోని ఆరు ప్రవేశ మార్గాల్లో గజద్వారంఒకటి. ప్రధాని నరేంద్రమోడీ తరచూ ఈమార్గంనుంచే సభకు వెళుతుం టారు. ఈ గేటువద్ద ఓ పసుపు పూల చెట్టు ఉంది. నంబర్ 1గా పేర్కొనే ఈ చెట్టు విపరీతంగా పెరిగి ఈ ప్రాంతంలో భద్రతకు అడ్డంకిగా మారింది. వివిఐపిలు వెళ్లే మార్గంలో ఈ చెట్టువల్ల భద్రతాపరమైన సమస్యలు ఎదురవుతుండడంతో దీన్ని ఇక్కడి నుంచి మార్చాలని స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ భావించింది. ఇదే విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి చెందిన సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌కు వివరించింది. అయితే, ఈ చెట్టును తొలగించాలంటే ఢిల్లీ అటవీ శాఖ నుంచి అనుమతి తప్పనిసరి. దీంతో ఆ భద్రతా సిబ్బంది ఆ ప్రక్రియను ప్రారం భించారు. ఇందుకోసం ఇప్పటికే అటవీశాఖ వద్ద రూ.57వేల సెక్యూరిటీ డిపాజిట్‌ను జమచేశారు. వచ్చేవారం పార్లమెంట్ ప్రాంగణంలోని ప్రేరణ స్థల్ వద్దకు దీన్ని మార్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చెట్టును తరలిస్తున్నందుకు పరిహారంగా సిపిడబ్ల్యుడి పార్లమెంట్ ప్రాంగణంలోనే మరో 10 మొక్కలు నాటాల్సి ఉంటుందని సంబంధిత అధికారులు వెల్లడించారు. కాగా శుక్రవారం ఉదయం పార్లమెంట్ వద్ద భద్రతా ఉల్లంఘన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. రెడ్‌క్రాస్ రోడ్డులోని ఐజి-2 గేటు వద్ద ఉన్న చెట్టు ఎక్కి ఓ వ్యక్తి పార్లమెంట్ ప్రాంగణంలోకి చొరబడ్డాడు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అరెస్టుచేశారు. నిందితుడి మానసిక పరిస్థితి సరిగా లేదని ప్రాథమికంగా నిర్ధారించారు.

## యేడాదికి 50 రాకెట్లు ప్రయోగించగలమా?

### శాస్త్రవేత్తలకు ప్రధాని మోడీ ప్రశ్న!



**న్యూఢిల్లీ, ఆగస్టు 24 :** అంతరిక్షరంగంలో వరుస విజయాలు భారత్‌కు అలవాటుగా మారాయని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. రేండేళ్ల క్రితం చంద్రుడి దక్షిణ ధ్రువంపై కాలు మోపిన తొలి దేశంగా భారత్ చరిత్ర సృష్టించిందన్నారు. 2040లో భారత్ సొంతంగా చేపట్టే అంతరిక్ష యాత్రలో భారత వ్యోమగామి చంద్రుడిపై అడుగుపెట్టి త్రివర్ణ పతకాన్ని ఎగురవేసి వికసిత్ భారత్ ఖ్యాతిని చాటుతారని మోడీ పునరుద్ఘాటించారు. భవిష్యత్‌లో ఏడాదికి 50 రాకెట్లను ప్రయోగించే స్థితికి మనం చేరుకోగలమా అని ఆయన అంతరిక్ష శాస్త్రవేత్తలను ప్రశ్నించారు. భవిష్యత్తులో ఆ విధంగా చర్యలు తీసుకోవడానికి ప్రణాళికలు రచించాలని కోరారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా మోడీ ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. మానవాళి భవిష్యత్తును ప్రకాశవంతం చేసే రహస్యాలను చేధించడానికి మరింత లోతైన అంతరిక్ష పరిశోధనలకు సిద్ధం కావాలని భారత శాస్త్రవేత్తలకు ప్రధాని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో భారత్ చేపట్టనున్న అంతరిక్ష పరిశోధనల కోసం, భవిష్యత్ మిషన్ల కోసం మరింతమంది వ్యోమగాములను తయారు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో యువత కూడా భాగం కావాలని పిలుపునిచ్చారు. ఏదీ మనకు చివరి సరిహద్దు కాదనే విషయాన్ని అంతులేని విశ్వం తెలియచేస్తోందని అదేవిధంగా భారత్ ఎటువంటి హద్దులు లేని విధంగా అంతరిక్ష రంగంలో ముందుకు వెళ్లాలని ఆశాభావం వ్యక్తం చేశారు. శాస్త్రవేత్తలు చేస్తున్న కృషితో త్వరలో గగన్ యాన్ మిషన్‌ను ప్రారంభించనున్నామని మరి కొన్నేళ్లలో సొంత స్పేస్‌స్టేషన్‌ను కూడా ఏర్పాటు చేసుకుంటామని ప్రధాని పేర్కొన్నారు. అంతరిక్ష రంగాన్ని అభివృద్ధి చేయడంలో ప్రైవేట్ రంగం ముందుకు రావాలని కోరారు. 2040 నాటికి చంద్రుడిపై తొలిసారిగా భారత వ్యోమగామిని దించుతామని సంస్థ చైర్మన్ ఎస్.సోమనాథన్ ఇటీవల వెల్లడించారు.

రోదసి యాత్రలకోసం నలుగురు వ్యోమగామి అభ్యర్థులను ఎంపిక చేశామన్నారు. వీరంతా భారత వైమానిక దళానికి చెందిన టెస్ట్ పైలట్లు అని వివరించారు. గగన్‌యాన్ ప్రాజెక్టు ద్వారా రోదసి అన్వేషణలో తదుపరి అంకాన్ని ఇస్రో చేపట్టనుందని తెలిపారు. దీనికింద ఇద్దరు లేదా ముగ్గురు భారత వ్యోమగాములను దిగువ భూకక్ష్యలోకి పంపుతామన్నారు. మూడు రోజుల తర్వాత వారు భూమికి తిరిగొస్తారని చెప్పారు. వీరు ప్రస్తుతం బెంగళూరులోని వ్యోమగామి శిక్షణ కేంద్రంలో తర్ఫీదు పొందుతున్నారని తెలిపారు. శుక్రుడి కక్ష్యలోకి ఉపగ్రహాన్ని, అంగారకుడి పైకి ల్యాండర్‌ను ప్రయోగించడానికి చర్యలు తీసుకోవాలని మోడీ సూచించారని పేర్కొన్నారు.

## మరో 50 రోజుల్లో సుంకాలపై ట్రంప్ కీలక ప్రకటన

**వాషింగ్టన్, ఆగస్టు 24 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ బెదిరింపులకు పాల్పడుతూనేఉన్నారు. ఫర్నిచర్‌దిగుమతులపై సుంకాలు విధిస్తామని తాజాగా హెచ్చరించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్ వేదికగా పోస్టుపెట్టారు. 'అమెరికాలోకి వచ్చే ఫర్నిచర్‌పై మే భారీస్థాయిలో టారిఫ్ ఇన్వెస్టిగేషన్ నిర్వహిస్తున్నాం. 50 రోజుల్లో ఆ విచారణ పూర్తవుతుంది'అని ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు. అయితే ఎంతమేరకు సుంకం విధిస్తారనే దానిపై ప్రస్తుతానికి స్పష్టత లేదు. నార్త్‌కరోలినా, సౌత్ కరోలినా, మిషిగన్‌కు తిరిగి ఫర్నిచర్ పరిశ్రమను తీసుకురావడానికే ఈ చర్యలని పేర్కొన్నారు. యుఎస్‌లో ఫర్నిచర్, సంబంధిత పరిశ్రమలో జూలై నాటికి 3,40,000 మంది ఉపాధి పొందుతున్నారు. 2000సంవత్సరంలో పోల్చుకుంటే సగం మందే ఇప్పుడు ఆ రంగంలో పనిచేస్తున్నారు. ఇక, అగ్రరాజ్యానికి ఫర్నిచర్ ఎగుమతి చేసే దేశాల్లో చైనా, వియత్నాం ముందువరసలో ఉన్నాయి. 2024లో 25.5 బిలియన్ డాలర్ల విలువైన సామగ్రిని అమెరికా దిగుమతి చేసుకుందని గణాంకాలు వెల్లడించాయి.

ఇప్పటికే స్టీల్, అల్యూమినియం, ఆటో, ఇతర రంగాలపై ట్రంప్ సుంకాలు వేశారు. ఫార్మా, చిప్స్, క్రిటికల్ మినరల్స్ దిగుమతులపై పలు విచారణలు జరుగుతున్నాయి. ఇక భారత్‌పై రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో అమెరికా అధ్యక్షుడు అదనపు సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఈ నెల 27 నుంచి 50 శాతం సుంకాలు అమల్లోకి రానున్న నేపథ్యంలో.. వీటి గడువును ట్రంప్ పొడిగిస్తారని తాను ఆశించడం లేదని వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నరావో ఇప్పటికే పేర్కొన్నారు. గతంలో ట్రంప్ ప్రకటించినట్లుగా వచ్చే వారం కొత్త టారిఫ్ అమల్లోకి వచ్చే అవకాశం ఉందన్నారు.

## ఉత్తరాఖండ్‌లో మళ్లీ క్లౌడ్ బరస్ట్‌తో భారీ వర్షాలు

### పలువురు గల్లంతు





**చమోలీ, ఆగస్టు 24 :** ఉత్తరాఖండ్‌ను మళ్లీ భారీ వర్షాలు చుట్టుముట్టాయి. తాజాగా చమోలీ జిల్లాలో థరలీలో కురిసిన భారీ వర్షం కారణంగా వరదలు సంభవించాయి. ఫలితంగా అనేక నివాస ప్రాంతాలను వరద నీరు ముంచెత్తింది. లెక్కలేనన్ని వాహనాలు బురదలో కూరుకుపోయాయి. విద్యాసంస్థలు మూసివేశారు. వరదల కారణంగా పలువురు గల్లంతైనట్లు సమాచారం. ఈ విపత్తుపై సమాచారం అందుకున్న ఎన్డీఆర్ఎఫ్ బృందాలు తక్షణం వరద ప్రభావిత ప్రాంతాలకు చేరుకొని సహాయక చర్యలు మొదలుపెట్టాయి. వరదల్లో చిక్కుకున్నవారిని రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాయి. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్‌సింగ్ ధామి ఎక్స్ వేదికగా స్పందిస్తూ 'చమోలీ జిల్లాలోని థరాలి ప్రాంతంలో క్లౌడ్‌బరస్ట్ సంభవించింది. జిల్లా యంత్రాంగం, ఎస్‌డిఆర్ఎఫ్, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపడుతున్నారు. తాను స్థానిక పరిపాలన అధికారులతో నిరంతరం సంప్రదిస్తూ పరిస్థితి పర్యవేక్షిస్తున్నాను. ప్రజలంతా సురక్షితంగా ఉండాలని కోరుకుంటున్నానని' అన్నారు.

ఉత్తరాఖండ్‌లో కురుస్తున్న భారీ వర్షాలు స్థానిక ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. వర్షాల కారణంగా సంభవించిన విపత్తుకు చాలామంది ప్రాణాలు కోల్పోయారు. వేలాది ఇళ్లు ధ్వంసమయ్యాయి. అనేక అనుసంధాన రహదారులు మూసుకుపోవడంతో ప్రజలు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇంతలో ఈ నెల 22 నుంచి 25 వరకు ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో రెడ్ అలర్ట్, మరికొన్ని జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. పిథోరగఢ్, బాగేశ్వర్ జిల్లాల్లోని పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. భారత వాతావరణశాఖ తెలిపిన సమా చారం ప్రకారం అతి స్వల్ప సమయంలో భారీ వర్షాలకు దారితీయడాన్నే క్లౌడ్‌బరస్ట్ అని అంటారు.

ఉత్తరాఖండ్‌లో ఇటీవల కూడా వరదలు బీభత్సం సృష్టించిన సంగతి తెలిసిందే. ఒక్కసారిగా విరుచుకుపడ్డ ఆకస్మిక వరదలతో ఉత్తరకాశీ అల్లకల్లోలమైంది. గంగోత్రికి వెళ్లే మార్గంలో ఉన్న థరాలీ గ్రామం సగభాగం తుడిచిపెట్టుకుపోయింది. అక్కడి ఇళ్లు, కార్లు, చెట్లు వరదల్లో కొట్టుకుపోయాయి. ఈ నెల మొదటి వారంలో ఖీర్ గంగానది పరీవాహక ప్రాంతంలో మేఘ విస్ఫోటంతో ఒక్కసారిగా విరుచుకుపడిన బురదతో కూడిన వరద.. అతివేగంగా థరాలీ గ్రామంలోకి దూసుకొచ్చింది. దీంతో 3, 4 అంతస్తుల భవనాలు కూడా పేకమేడల్లా కుప్పకూలి వరదలో కొట్టుకుపోయాయి.

## సంక్షిప్తంగా..

### ట్రంప్ దెబ్బతో తగ్గిన వలసలు



**వాషింగ్టన్, ఆగస్టు 24 :** మాస్ డిపోర్టేషన్, అరెస్టులు, చట్టపరమైన ప్రవేశాలపై ఆంక్షలు.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వలసదారులపై విరుచుకుపడుతున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తోన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. దీంతో బంగారు భవిష్యతును తలుచుకుంటూ ఆ దేశానికి వెళ్లాలనుకునేవారి సంఖ్య తగ్గిపోతోంది. ఇదే విషయాన్ని ప్యూ రీసెర్చ్ సెంటర్ నివేదిక వెల్లడించింది. ఈ యేడాది జనవరి నుంచి జూన్ మధ్య వలస జనాభా 15 లక్షలు తగ్గింది. దాంతో ఇమిగ్రెంట్స్ సంఖ్య 53.3 మిలియన్ల నుంచి 51.9 మిలియన్లకు పడిపోయింది. 1960 తర్వాత ఇలా వలసదారుల సంఖ్య క్షీణించడం ఇదే తొలిసారి కావడం గమనర్హాం. ఇది అనువ్యా మార్పును సూచిస్తోందని ప్యూ రీసెర్చ్ సెంటర్ డెమోగ్రాఫర్ జెఫ్రె పస్సెల్ మీడియాకు వెల్లడించారు. ఈ క్షీణత లేబర్ మార్కెట్‌పై పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. 'అమెరికా జనాభాలో పనిచేసే వయసున్న వ్యక్తుల సంఖ్య పెరగడం లేదు. అలాంటప్పుడు ఆ దేశానికి వలసల నుంచే శ్రామికశక్తి లభిస్తుంది. ఈ శ్రామికశక్తి పెరగపోతే.. ఆర్థిక వ్యవస్థకు కష్టమే' అని జెఫ్రె అభిప్రాయపడ్డారు. సరిహద్దుల నుంచి అక్రమంగా దేశంలోకి ప్రవేశించి వారి సంఖ్యను కట్టడి చేసేందుకు బైడెన్ హయాంలో చర్యలు తీసుకోవడంతో 2024 నుంచే ఈ మార్పు కనిపిస్తున్నప్పటికీ.. ట్రంప్ కఠిన వైఖరితో అది భారీగా పెరిగింది. అనధికారిక వలసల సంఖ్య కూడా తగ్గిందని నివేదిక పేర్కొంది. మాస్ డిపోర్టేషన్లు, బహిష్కరణను తప్పించేందుకు ఉన్న రక్షణలు తొలగించడమూ ఈ సంఖ్య తగ్గడానికి కారణమని వెల్లడించింది.

### అనిల్ అంబానీ కంపెనీల్లో సిబిఐ సోదాలు

**ముంబై, ఆగస్టు 24 :** ప్రముఖ వ్యాపారవేత్త అనిల్ అంబానీకి మరిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బ్యాంక్ మోసం కేసులో రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్‌కు సంబంధించిన కంపెనీలు, ఇతర ప్రాంతాల్లో సిబిఐ శనివారం సోదాలు చేపట్టిందని సంబంధిత అధికారులు మీడియాకు వెల్లడించారు. అనిల్ గ్రూప్ కంపెనీలు పలు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని అవకతవకలకు పాల్పడ్డాయనే ఆరోపణలపై ఆయనపై కేసు నమోదైంది. దాంతో ఇప్పటికే ఆయన కార్యాలయాల్లో ఇడి సోదాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. రెండు వారాల క్రితం ఆయనను 10 గంటలపాటు ప్రశ్నించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఏ) కింద ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేసింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రూ. 2 వేల కోట్ల మేర మోసం కేసులో తాజాగా సిబిఐ సోదాలు నిర్వహించింది. నష్టాల్లో చిక్కుకున్న టెలికాం సంస్థ రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్) తీసుకున్న రుణాన్ని కొన్ని నెలల క్రితం మోసపూరిత చర్య అని ఎస్‌బిఐ నిర్ణయించింది. రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం.. ఏదైనా ఒక బ్యాంకు, ఒక ఖాతాను 'మోసపూరితమైంది'ని వర్గీకరించాక, ఆ విషయాన్ని 21 రోజుల్లోగా ఆర్‌బిఐకి తెలిపాలి. కేసును సిబిఐ లేదా పోలీసులకు రిపోర్టు చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే సిబిఐ కేసు నమోదు చేసింది.

### అమెరికాకు తాత్కాలికంగా పోస్టల్ సేవలు నిలిపివేత

**న్యూఢిల్లీ.ఆగస్టు 24 :** అమెరికా ప్రభుత్వ కొత్త ఆదేశాల నేపథ్యంలో భారత్ నుంచి అమెరికాకు వెళ్లే పోస్టల్ సేవలను తాత్కాలికంగా నిలిపివేయాలని భారత డాక్ శాఖ నిర్ణయించింది. అమెరికా ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ నంబర్-14324 ప్రకారం, ఈనెల 29వ తేదీ నుంచి 800 డాలర్లవరకు ఉన్న వస్తువులపై ఉన్న డ్యూటీఫ్రీ సదుపాయాన్ని రద్దు చేశారు. దీంతో ఇకపై అమెరికాకుపంపే ప్రతి సరకుపైనా కస్టమ్స్ డ్యూటీ విధించబడుతుంది. అయితే 100 డాలర్ల లోపు గిఫ్ట్‌ఐటమ్స్, లేఖలు, డాక్యుమెంట్లు మాత్రం మునుపటిలాగే ఉంటాయని తెలిపారు. అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ఇప్పటికే కొన్నిమార్గదర్శకాలు విడుదలచేసింది. కానీ కస్టమ్స్ డ్యూటీ వసూలు విధానం, టెక్నికల్ ప్రాసెస్ ఇంకా స్పష్టంగా లేవు.

### సహజీవనం చేస్తున్న వ్యక్తిని హత్య చేసిన మహిళ

**జైపూర్, ఆగస్టు 24 :** సహజీవనం చేస్తున్న వ్యక్తి మద్యానికి బానిస అయ్యాడు. అతడి తాగుడు అలవాటును ఆమె భరించలేకపోయింది. ఈ నేపథ్యంలో ఆ వ్యక్తిని తాడుతో కట్టేసింది. గొంతు నొక్కి హత్య చేసింది. రాజస్థాన్‌లోని ఝులావర్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. హరక్‌చంద్ లోధా (32) తనభార్య, పిల్లలనువదిలేశాడు. రేఖ (30)తో కలిసి ఆరునెలలుగా సహజీవనం చేస్తున్నాడు. కాగా, హరక్‌చంద్ నిత్యం మద్యం సేవించి వచ్చి రేఖతో గొడవపడేవాడు. అయితే అతడి తాగుడును ఆమె భరించలేకపోయింది. ఈ నెల 21న రాత్రి వారిద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో మద్యంమత్తులో ఉన్న హరక్‌చంద్ చేతులు, కాళ్లను తాడుతో రేఖ కట్టేసింది. ఆ తర్వాత గొంతునొక్కి అతడ్ని హత్య చేసింది.

## దువ్వూరు వాసుల కల నెరవేర్చిన ఎమ్మెల్యే పుట్టా



**దువ్వూరు ,(జర్నలిస్ట్ ఫైల్):** గత కొన్ని సంవత్సరాలుగా దువ్వూరు టౌన్ మరియు చుట్టూ పక్కన గ్రామాల ప్రజలు ప్రొద్దుటూరు వెళ్లేదానికి ఎటువంటి బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నటువంటి విషయం తెలుసుకున్న మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ వెంటనే రవాణా శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి 24 గంటల వ్యవధిలోనే బస్సు సౌకర్యం ఏర్పాటు చేయటం జరిగింది. అలాగే ఇవాళ ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి జెండా ఊపి బస్సును ప్రారంభించటం జరిగింది. బస్సులో ఉన్నటువంటి మహిళలతో ఉచిత ప్రయాణం పథకం అమలు గురించి అడగగా మహిళలు అందరు తమ సంతోషాన్ని వ్యక్తం చేసినారు. ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్ర బాబు నాయుడు ఈ పథకం అమలు చేయటం పట్ల తమ ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసినారు. ఈ సందర్భంగా దువ్వూరు ప్రజలు ఎమ్మెల్యేకి కృతజ్ఞతాభివందనాలు తెలియజేసి ఘనంగా సత్కరించడం జరిగింది.

## వార్డు సచివాలయ ఉద్యోగుల సీనియార్టీ జాబితా సిద్ధం చేయాలి



○ **ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం**

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ గ్రామ-వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు , ఏపీజిఈఏ రాష్ట్ర కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్ నేతృత్వంలో గుంటూరులోని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్మెంట్ రీజినల్ డైరెక్టర్ ఎస్. హరికృష్ణని సంఘ ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా గుంటూరు జోనల్ పరిధిలోని వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల (అడ్మిన్, ఆమెనిటీస్, ఎడ్యుకేషన్ డేటా ప్రాసెసింగ్, ప్లానింగ్, శానిటేషన్, వెల్ఫేర్ విభాగాలు) సీనియార్టీ జాబితాను పారదర్శకంగా రూపొందించాలని వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని వార్డు సచివాలయ ఉద్యోగులందరి సీనియార్టీ జాబితాను జూలై 31వ తేదీలోపు రూపొందించాలని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ ఆదేశాలు ఇచ్చినా, అనేకచోట్ల ఆ జాబితాలు సిద్ధం చేయలేదని సంఘం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగులందరికీ పారదర్శకంగా సీనియార్టీ జాబితా అందించాలి అని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రీజినల్ డైరెక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ వచ్చే పది రోజుల్లోపు గుంటూరు రీజియన్ (ఉమ్మడి గుంటూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలు) పరిధిలో పనిచేస్తున్న వార్డు సచివాలయ ఉద్యోగుల సీనియార్టీ జాబితాను సిద్ధం చేసి, ఆపై ఉద్యోగుల నుంచి వచ్చే అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని తుది జాబితాను రూపొందించి మునిసిపల్ డైరెక్టర్ కార్యాలయానికి, ఉద్యోగులకు అందజేస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పార్షా మధు, నగర నాయకులు అంకారావు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీల అభివృద్ధి కి కృషి చేయాలి



కాకుమాను,(జర్నలిస్ట్ ఫైల్): భారతీయ జనతా పార్టీ అనునిత్యం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కొరకు కృషి చేస్తుందని ప్రధానంగా మైనారిటీ ల సంక్షేమానికి పెద్దపీట వెస్తుందనీ బీజేపీ మైనారిటీ మోర్చ రాష్ట్ర సీనియర్ నాయకులు షేక్ బాజీ,డా. షేక్ అబ్దుల్ ఖుద్దుస్ తెలిపారు. బీజేపీ రాష్ట్ర మైనారిటీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు గా నియమితులైన సయ్యద్ బాషా ను రాష్ట్ర మైనారిటీ మో ర్చ సీనియర్ నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు షేక్ బాజీ,డా. షేక్ అబ్దుల్ ఖుద్దు స్ లు మాట్లాడుతూ పార్టీ అప్పజెప్పిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించాలని సూచించారు. రాష్ట్రంలో మైనారిటీ ల సంక్షేమానికి శాయశక్తులా కృషి చేయాలని మైనారిటీ ల అభివృద్ధి కి తాము అన్నివేళలా సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉంటామన్నారు. బీజేపీ అన్నీ వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పిస్తూ అందరి ఎదుగుదలకు తోడ్పాటు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ సోషల్ మీడియా జోనల్ ఇన్చార్జి షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పరపతి సంఘాలను బలోపేతం చేస్తాం

○ **ఎమ్మెల్యే ఆనందబాబు**



**వేమూరు ,(జర్నలిస్ట్ ఫైల్)** రైతుల ప్రయోజనం దిశగా వ్యవసాయ పరపతి సంఘాలను బలోపేతం చేయడంలో తమ వంతుగా కృషిచేస్తామని ఎమ్మెల్యే ఆనందబాబు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని భట్టిప్రోలు మండలం సూరేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా17 మంది రైతులకు,మంజూరైన వ్యవసాయ రుణాలు 140లక్షల రూపాయల నగదు చెక్కులను ఎమ్మెల్యే ఆనందబాబు స్వయంగా, లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ కూటమి ప్రభూత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి, గతపాలకులు నిర్వీర్యం చేసిన,సంస్థలను బలోపేతం చేసుకోవడం, ఓకార్యాచరణగా కొనసాగుతుందని, ఈక్రమంలో, గ్రామీణ ప్రాంత, రైతాంగ ప్రయోజనం దిశగా, వ్యవసాయ పరపతి సంఘాలను బలోపేతం చేయడంలో,తమ వంతు కృషి చేస్తామన్నారు. అభివృద్ధి,,సంక్షేమం లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. రైతులకు తక్కువ వడ్డీతో రుణాలు ఇవ్వడమే కాకుండా వారి కుటుంబ ఆర్థిక స్వావలంబనకు సహకార బ్యాంకులు దోహదపడ తాయన్నారు. రైతాంగ అవసరాలకు అనుగుణంగా, ఇబ్బందులున్నా, వాటిని అధిగమిస్తు ముందుకు వెళు తున్న కూటమి పాలకులకు ప్రజలు అండగా ఉండాలని, అదేవిధంగా ప్రజలకు అండగా మెరుగైన పాలన, కూటమి నాయకత్వంలోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్ పర్సన్ గొట్టిపాటి పూర్ణకుమారి,సొసైటీ చైర్మన్ సుధాకర్, డైరెక్టర్లు పోతురాజు, సోమశేఖర్, జడ్పీటీసీ ఉదయభాస్కర్, మండల కూటమి నాయకులు తూనుగుంట్ల సాయిబాబా,వాకా శేషుబాబు,చినబాబు,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్యాన్సర్ అవగాహనా వైద్యపరీక్షలు

○ **బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ వైద్యబృందం**



**తెనాలి,(జర్నలిస్ట్ ఫైల్)** ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధి పట్ల ముందస్తు అవగాహన పెంచుకోవడం ఎంతైనా అవసరమని ఆ దిశగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ ద్వారా క్యాన్సర్ అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేయడం, మెరుగైన ఉచిత వైద్య సేవలను అందించడం శుభ పరిణామమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ పులిపాటి శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణంలో ఆదివారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ తెనాలి శాఖ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన, ముందస్తు వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ హైదరాబాద్,వైద్య బృందం, ఈ ఉచిత వైద్య శిబిరంలో వైద్య సేవలు అందించారు. శిబిరాన్ని వాసవి ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ పులిపాటి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ తెనాలి శాఖ ఓ మంచి కార్యక్రమాన్ని ఎంచుకొని సమర్థవంతంగా నిర్వహించడం అభినందనీయ మన్నారు. క్యాన్సర్ మహమ్మారి పట్ల ముందస్తు అవగాహన ప్రతి ఒక్కరికి ఉండాలని బసవతారకం హాస్పిటల్ హైదరాబాద్ వారు వైద్య సేవలను నిర్వహించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. వైద్య ప్రముఖులు మాట్లాడుతూ పదివేల రూపాయలు, ఖర్చు చేయాల్సిన పరీక్షలను ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు. క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ మూడు దశల్లో మొదటి దశలోనే గుర్తించడం ద్వారా ప్రాణహాని సమస్యను అధిగమించవచ్చని అన్నారు. వైద్య పరీక్షల అనంతరం మరింత మెరుగైన సేవలు అవసరమైన వారిని గుర్తించి వారికి తమ వైద్యశాలలో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. శిబిరం ఏర్పాటు చేసిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ తెనాలి అధ్యక్షులు చుండూరు వెంకట శివప్రసాద్ మాట్లాడుతూ క్యాన్సర్ పట్ల అవగాహన, ముందస్తు వైద్య పరీక్షలకు అవకాశం కల్పించిన బసవతారకం ఇండో అమెరికన్ హాస్పిటల్, బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి కొత్తమాసు వినోద్,చండూరి రఘురాం గుప్తా, గౌరవ అధ్యక్షులు శికాకొలను లక్ష్మీనారాయణ తదితర సభ్యులు పాల్గొనగా,300మంది మహిళలు వైద్య సేవలను వినియోగించు కున్నారు.

## బ్రహ్మంగారిమఠం అభివృద్ధి పై ప్రజాభిప్రాయాన్ని అడిగిన ఎమ్మెల్యే

○ **అభివృద్ధిపై ఎండోమెంట్ కమిషనర్ తో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్**



బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్) బ్రహ్మంగారి మఠం మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ కొందరు స్థానికుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.

బ్రహ్మంగారి మఠం మండలంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేస్తే బాగుంటుంది అనే దానిపై ఒక్కొక్కటిగా నోట్ చేసుకోవడం జరిగినది.

ప్రధానంగా మాడవీధులను అభివృద్ధి చేయడం బ్రహ్మంగారి నివాసం బ్రహ్మంగారి జింక కొమ్ముతో ఒక్క రోజులో తవ్విన బావి పోలేరమ్మ రచ్చబండ బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలి భక్తుల విశ్రాంతి భవనం, బ్రహ్మ సాగర్ రోడ్ పోలేరమ్మ రోడ్ మల్లేపల్లి రోడ్డు వెడల్పు తో డివైడర్ ఏర్పాటు భక్తులకు లాకర్ల సదుపాయం, ఇలా 28 అభివృద్ధి పనులను ఒక ప్రణాళికగా తయారు చేయడం జరిగినది ఇంకా అవసరమైన అభివృద్ధి పనులు చేసేందుకు సిద్ధమని ఎమ్మెల్యే స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు.

నా సొంత మండలాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత నాపై ఉంది ఎన్ని అడ్డంకులు వచ్చినా ఎవరు అడ్డంకులు చేసినా వాటిని అధిగమించి బ్రహ్మంగారిమఠం అభివృద్ధి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ఏపీ టూరిజం వారి తరఫున మండల కేంద్రంలో టూరిజం ని డెవలప్మెంట్ చేసేందుకు టూరిజం అధికారులు బ్రహ్మంగారిమఠంలో పర్యటించడం జరిగినది.

దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ తో కలిసి బ్రహ్మంగారిమఠం ప్రాంగణాన్ని పరిశీలించారు. బ్రహ్మంగారి మఠం అభివృద్ధి కొరకు ఎలాంటి పనులు చేపట్టాలని కమిషనర్ తో ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ చర్చించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ డిప్యూటీ కమిషనర్ పట్టెం గురు ప్రసాద్ ఏపీ టూరిజం డిప్యూటీ ఇంజనీర్ శ్రీనివాసులు యాదవ్ ఏపీ టూరిజం డెవలప్మెంట్ అధికారి విజయకుమార్ పంచాయతీ రాజు డి మధుసూదన్ రావు బ్రహ్మంగారిమఠం దేవస్థాన అధికారి శంకర్ బాలాజీ మఠం మేనేజర్ ఈశ్వరయ్య చారి శ్రీ జగన్మాత ఈశ్వరి దేవి మఠం ఈవో జగన్మోహన్ రెడ్డి శ్రీ కొండా సింగరాయ స్వామి ఈవో రామలింగారెడ్డి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి ఎస్ ఆర్ శ్రీనివాసులు రెడ్డి ముడమల పోలిరెడ్డి సొసైటీ చైర్మన్ సాంబశివరెడ్డి పూజ శివయ్య యాదవ్ తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు నరసింహ గౌడ్, మండల తెలుగు యువత అధ్యక్షులు సన్నపురి శ్రీనివాసులు మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర బోలా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

○ **మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీం**



**తెనాలి (జర్నలిస్ట్ ఫైల్)** పరిసరాలపరిశుభ్రతతోనే దోమల నివారణతో పాటు సంపూర్ణ ఆరోగ్య వంతులుగా జీవించవచ్చని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీం అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం లో భాగంగా శనివారం స్థానిక. మారీస్ పేట లోని నల్లమోతుచెంచు రామనాయుడు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరిసరాల పరిశుభ్రత-దోమల వలన వచ్చే వ్యాధుల పై అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆరోగ్యాధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీకంఠ ఉమాకాంత్ తదితరులు పాల్గొని విద్యార్థులకు పరిసరాలపరిశుభ్రత, నీటి వలన, దోమల వల్ల వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సయ్యద్ కాలేదా నసీం మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ మీరు నేర్చుకున్న విజ్ఞానాన్ని మీ కుటుంబ సభ్యులకు తెలియజేసినట్లయితే సమాజానికి ఎంతో ఉపకరిస్తుందనీ, ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరుతాయని అన్నారు. మున్సిపల్ ఆరోగ్యశాఖ అధికారి మొవ్వ ఏసుబాబు మాట్లాడుతూ భోజనానికి ముందు మలవిసర్జన తరువాత చేతులను శుభ్రంగా కడుకోవాలని, సూచించారు. చేతులు శుభ్రపరచుకునే విధానాన్ని ప్రయోగాత్మకంగా విద్యార్థులకు వివరించారు. పట్టణ మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీకంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ దోమల వలన మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా,చికెన్ గునియా,మెదడువాపు వంటి వ్యాధులు వస్తాయని వాటిని అరికట్టుటకు విద్యార్థులు ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు . అనంతరం సచివాలయ సిబ్బంది, పాఠశాల సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులతో, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు . కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పఠాన్ కరిముల్లా, హెల్త్ విజిటర్ కంపాసరోజిని, దాసరి విజయకుమారి, ఏఎన్ఎం తిరుపతమ్మ,, మలేరియా సూపర్వైజర్ దాసరి శివ నాగమల్లేశ్వరరావు, శానిటరీఇన్స్పెక్టర్ గుమ్మడి ప్రసాద్,మైలాఅప్పారావు, మలేరియా హెల్త్ అసిస్టెంట్స్ సయ్యద్ కరిముల్లా షేక్ నవీద్ సంకాశరత్ బాబు, శానిటరీ సెక్రటరీ లు ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ సంబంధం నేపథ్యంతో భర్త హత్య - ప్రియుడు, భార్య అరెస్ట్

○ **గుంటూరు జిల్లా - నల్లపాడు పోలీసుల వేగవంతమైన దర్యాప్తు**

**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్) :** గుంటూరు నగరంలో అక్రమ సంబంధం కారణంగా భర్తను హత్య చేసిన ఘటన కలకలం రేపింది. ఈ కేసులో నల్లపాడు పోలీసులు ప్రియుడు, భార్యను కేవలం 14 గంటల్లోనే అరెస్ట్ చేశారు. గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, గుంటూరు సౌత్ సబ్ డివిజన్ డీఎస్పీ భానోదయ పర్యవేక్షణలో నల్లపాడు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

**కేసు నమోదు విధానం:** ఆగస్టు 22న మేరీప్రియ నగర్‌కు చెందిన మున్నంగి ప్రదీప్ (43) కనిపించడం లేదని అతని తల్లి మున్నంగి రెజినా ఫిర్యాదు చేయడంతో, నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో మన మిస్సింగ్ కేసు నమోదు చేశారు. దర్యాప్తులో ప్రదీప్ భార్య మరియమ్మ, యాదాల సాంబశివరావు అనే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందని, భర్తను హత్య చేయాలని ఇద్దరూ పథకం రచించినట్లు పోలీసులు గుర్తించారు.

**హత్య విధానం :** పథకం ప్రకారం ఆగస్టు 23న సాంబశివరావు, ప్రదీప్‌ను మద్యం తాగుదామని ఆటో (ఏపీ39ఠ8987)లో తీసుకెళ్లాడు. మార్గమధ్యంలో ఎక్కువగా మద్యం తాగించి, బొల్లాపల్లి మండలం నెహ్రూ నగర్ తండా సమీపంలోని మట్టిరోడ్డులో కర్చీఫ్‌తో ముక్కు, నోరు మూసి, లుంగీతో మెడ చుట్టి పీటముడి వేసి హత్య చేశాడు. అనంతరం ఈ విషయం ప్రదీప్ భార్యకు తెలియజేయగా, ఆధారాలు లేకుండా చూసుకోవాలని ఆమె సూచించినట్లు నిందితుడు విచారణలో ఒప్పుకున్నాడు.

**నిందితుల అరెస్టు :** దర్యాప్తు సందర్భంగా సాంబశివరావు గోరెంట్ల వీఆర్ఓ వద్దకు వెళ్లి నేరాన్ని ఒప్పుకున్నాడు. వీఆర్ఓ నివేదిక ఆధారంగా కేసును హత్య కేసుగా మలిచారు. అదే రోజు సాయంత్రం 5:30 గంటలకు సాంబశివరావును, రాత్రి 10:15 గంటలకు మరియమ్మను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు.

**పోలీసులకు ప్రశంస:** ఈ కేసును కేవలం 14 గంటల్లోనే ఛేదించి నిందితులను అరెస్టు చేసినందుకు సౌత్ డీఎస్పీ భానోదయ, ఎస్సై రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ యానాది, కానిస్టేబుళ్లు మస్తాన్, బిక్ష నాయక్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించిన దేవాదాయ శాఖ కమిషనర్



**బ్రహ్మంగారిమఠం(జర్నలిస్ట్ ఫైల్ )**ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానాన్ని సందర్శించిన దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్ వీరి వెంట డిప్యూటీ కమిషనర్ పట్టెం గురుప్రసాద్ కడప జిల్లా అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ దగ్గరుండి ఆలయ అర్చకులతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి వీరబ్రహ్మేంద్రస్వామి సజీవ సమాధిని దర్శించడం జరిగింది. వీరితో పాటు పూర్వపు పీఠాధిపతి కుమారులు వెంకటాద్రిస్వామి వీరభద్ర స్వామి కూడా ఉన్నారు.

## మానవత సంస్థ శాంతి ర్యాలీ




○ **ర్యాలీ ప్రారంభించిన మండలతహశీల్దార్ కెవి. గోపాలకృష్ణ**

**తెనాలి,(జర్నలిస్ట్ ఫైల్)** సమాజంలో ఎవరికి వారు సేవదృక్పదంతొ తోటివారి అవసరాన్ని గుర్తించి ఎంతో కొంత సేవచేయగల్గితె శాంతి పరిడవిల్లుతుందని మానవత సంస్థ శాంతి ర్యాలి ప్రారంభ సందర్భంగా మండల తహశీల్దార్ కెవి. గోపాలకృష్ణ పేర్కొన్నారు. మానవత సంస్థ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన శాంతి ర్యాలీని, మండల తహశీల్దర్ కెవి. గోపాలకృష్ణ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు.

సమాజంలో శాంతి వ్యాపింప చేయాలని, మానవత విలువల్ని పెంపొందించాలని, మానవత వ్యవస్థాపకులు రామచంద్ర రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు శాంతి ర్యాలీని ఏర్పాటు చేసినట్లు తెనాలి మానవత చైర్మన్ కొలసాని రాంచంద్ వివరించారు. తహశీల్దార్ కెవి. గోపాలకృష్ణ మాట్లాడుతు మానవత విలువలు మరుగున పడుతున్న నేటిపరిస్థితులలో,విలువలు పెంచే తీరుగా, మానవతా సంస్థ,విశ్వశాంతిని కోరుతు పట్టణంలో శాంతి ర్యాలి నిర్వహించడం, సమాజంలో ఒక్కింత చైతన్యం దిశగా చేస్తున్న ప్రయత్నమనే చెప్పాలన్నారు. ఎవరికి వారు, తోటి వారి ఇబ్బందులు గమనించి, ఎంతోకొంత తమ వంతు సహకారం అందించాలని, అప్పుడే సమాజంలో శాంతిపరిడవిల్లుతుందని అన్నారు. తొలుత ఐలమ్మ పార్కు దగ్గర,తహశీల్దార్ గోపాలకృష జెండా చూపించి ర్యాలీని ప్రారంభించగా. గాంధీ చౌక్, మెయిన్ రోడ్, గంగనమ్మ పేట,ప్రకాశం రోడ్ లో నుంచి ఏ ఎస్ ఎన్ కళాశాల వద్ద ముగిసినది. మానవత తెనాలి రీజనల్ చైర్మన్ కొత్త సుబ్రహ్మణ్యం మాట్లాడుతు విశ్వశాంతి సాధన దిశగా, బాధ్యతాయుతమైన జీవనంలో, సేవకు కొంత సమయం కేటాయించాలని కోరారు. ఈర్యాలీలో ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ పి వాసు, కార్యదర్శి వెంకట్, వైస్ ప్రెసిడెంట్ కె ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ సోమయ్య శాస్త్రి, ట్రెజరర్ ఎస్ వి శర్మ, చిట్టినేని సాంబశివరావు,మువ్వ సత్యనారాయణ,వెంపటి సత్యనారాయణ,అయినాల మల్లేశ్వరరావు, మల్లాది అర్జున్, ఆలపాటి వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి

○ **జనసేన పార్టీ నాయకులు చందు సాంబశివరావు**

○ **తిరుమల శెట్టి కొండలరావు నాయకత్వంలో కాపుల ఆత్మీయ సమావేశం**




మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్): ఐక్యంగా ఉండి కాపు సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని జనసేన పార్టీ నాయకులు చందు సాంబశివరావు పేర్కొన్నారు. కాపు సంఘం మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు తిరుమల శెట్టి కొండలరావు ఆధ్వర్యంలో కాపుల ఆత్మీయ సమావేశం ఆదివారం ఆటోనగర్ ఎదురుగా గల ఆయన కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి రంగిశెట్టి ఫౌండేషన్ అధినేత రంగిశెట్టి రమేష్ అధ్యక్షత వహించారు. చందు సాంబశివరావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, కార్తీక మాసం సమీపిస్తున్న నేపథ్యంలో వన సమారాధనకు సమయత్వం అయ్యేందుకు మంగళగిరిలో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. 2004 నుంచి కాపు సామాజిక వర్గం ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూ వస్తోందని అన్నారు. ఓట్లు వేసి కూటమి పార్టీలకు అధికారాన్ని కట్టబెట్టిన విషయంలో కాపు సామాజిక వర్గం వారు కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. అయినప్పటికీ రాజకీయంగా సరైన ప్రాధాన్యత లేదని చిన్న చూపు చూస్తున్నారన్న అభిప్రాయం కాపుల్లో వ్యక్తం అవుతోందని. పేర్కొన్నారు. స్థానికంగా ఉన్నటువంటి పరిస్థితులను జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. కాపులకు సముచిత స్థానాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన వెల్లడించారు. కాపు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు తిరుమల శెట్టి కొండలరావు మాట్లాడుతూ, 2014 నుంచి 2019 వరకు అధికారంలో ఉన్న టిడిపి కాపులకు 5 శాతం రిజర్వేషన్లను కల్పించిందని పేర్కొన్నారు. వైయస్ఆర్సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రిజర్వేషన్లను రద్దు చేసిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో రిజర్వేషన్లను కొనసాగించాలని కాపు కార్పొరేషన్ కు నిధులను కేటాయించి రుణాలను పునరుద్ధరించాలని కోరారు.

మంగళగిరి నియోజకవర్గంలో కాపు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. కాపులకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ప్రాధాన్యత కల్పించాలని కోరారు. నియోజకవర్గంలో కృష్ణదేవరాయలు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఆయా సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి విద్యాశాఖ మంత్రి స్థానిక ఎమ్మెల్యే నారా లోకేష్ ల దృష్టికి తీసుకు వెళ్తామని పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత పాలకులపై ఉందని అన్నారు. నారా లోకేష్ ఆయా సమస్యలను పరిష్కరిస్తారని నమ్మకం తమకు ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ఏపీఎస్పీ రిటైర్డ్ ఆర్ ఐ తాటి కృష్ణారావు నాయుడు, కాపు సంఘం నాయకులు మొహమాటం అనిల్, జొన్న రాజేష్, చవ్వాకుల కోటేష్ బాబు, సిగిరి శెట్టి రాజా రమేష్ వీరిశెట్టి వెంకటేశ్వరరావు కోలా సౌభాగ్యరావు సాదు చంద్రశేఖర్, కాపరౌతు సుందరయ్య, తమ్మెల శివకుమార్, బండారు నాగేశ్వరరావు, చందు సూర్య, అంకం బాబు తదితరులు పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

# నందమూరి నటసింహం బాలకృష్ణకి శుభాకాంక్షలు



○ **రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, యూకే గోల్డ్ ఎడిషన్‌లో నందమూరి బాలకృష్ణ గారి పేరు నమోదు చేయడం చాలా సంతోషంగా ఉందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. 50 సంవత్సరాలు హీరోగా గుర్తింపు పొందిన బాలకృష్ణ గారి అపూర్వమైన సినిమా జైత్రయాత్రకి అత్యంత గౌరవప్రదమైన ఘనతగా నిలుస్తుందన్నారు. తన కెరీర్ అంతటా, బాలకృష్ణగారు తన తండ్రి, లెజెండరీ నందమూరి తారక రామారావు శాశ్వత వారసత్వాన్ని కాపాడుకోవడమే కాకుండా, టాలీవుడ్‌లో తన ఆల్ రౌండర్ ప్రతిభతో, శక్తివంతమైన స్క్రీన్ ప్రెజెన్స్ మరియు తన కళపట్ల అవిరామమైన నిబద్ధతతో తనదైన గుర్తింపును సాధించుకున్నారని తెలిపారు. ఆయన ప్రయాణం ఉత్సాహం, క్రమశిక్షణ మరియు శాశ్వత కళాత్మకతకు సాక్ష్యం, ఇది అన్నితరాల సినిమా ప్రేమికులను వారికి అభిమాన పాత్రులను చేసిందన్నారు.

గత 15 సంవత్సరాలుగా, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ & రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ చైర్మన్‌గా, ఆయన పబ్లిక్ సర్వీస్‌ను ఒక ఉదాత్త మిషన్‌గా నిరూపించారని అన్నారు. జీవితాలను మార్చడం, ఆశను అందించడం మరియు అత్యంత అవసరమైన వారికి కరుణామయ ఆరోగ్య సేవలు చేరువ చేయడం.. కళాత్మక ప్రతిభ మరియు మానవతావాద లీడర్‌షిప్ యొక్క ఈ అరుదైన కలయిక, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో గర్వంగా నిలబడే స్థిరత్వం, అంకితభావం మరియు సామాజిక ఉద్ధరణ యొక్క గొప్పతనాన్ని నిరూపిస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు తెలియజేశారు.

# తప్పుడు ప్రచారం చేస్తే... ఊచలు లెక్కిటిస్తా



○ **సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారంపై ప్రత్తిపాడు ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం**

**ప్రత్తిపాడు (జర్నలిస్ట్ ఫైల్) :** ప్రత్తిపాడు శాసనసభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు తనపై సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించారు. దాసరిపాలెం గ్రామంలో కోరబండి మరియదాసుపై సుధీర్ దాడి చేశారని, దాడి చేసిన సుధీర్ టిడిపి నేత, తన అనుచరుడు అనే తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆయన తెలిపారు.

ఈ నేపథ్యంలో రామాంజనేయులు స్పందిస... "సుధీర్‌కి పార్టీకి కానీ, నాకు కానీ ఎటువంటి సంబంధం లేదు. దాడి సంఘటన తెలిసిన వెంటనే నేను దానిని ఖండించడమే కాకుండా, నల్లపాడు పోలీసు అధికారులను తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించాను" అని స్పష్టం చేశారు.

స్థానికంగా వ్యక్తిగత కక్షలు తీర్చుకోవడానికి పార్టీ పేరును వాడుకోవడం అంగీకారం లేదని హెచ్చరించారు. "తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ. ప్రజావ్యతిరేక పనులు చేస్తూ పార్టీ ప్రతిష్టకు, నా గౌరవానికి భంగం కలిగించే ఎవరినీ ఉపేక్షించం" అని ఎమ్మెల్యే డాక్టర్ రామాంజనేయులు స్పష్టం చేశారు.

# ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి



○ **ఏపీ జేఏసీ అమరావతి**

**విజయవాడ,(జర్నలిస్ట్ ఫైల్) :** ఉద్యోగులు, పెన్షనర్ల ఆర్థిక-ఆర్థికేతర సమస్యలపై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేసింది. శనివారం విజయవాడ రెవెన్యూ భవన్‌లో రాష్ట్ర, మహిళా విభాగం కార్యవర్గాలు, అనుబంధ సంఘాల రాష్ట్రనాయకులతో జరిగిన సమావేశంలో చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.

ఉద్యోగులు, పెన్షనర్లకు బకాయిలు చెల్లించకపోవడం బాధాకరమని, కొందరు రిటైర్డ్ ఉద్యోగులు డబ్బులు అందుకోకముందే మరణించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం ఐఆర్ ప్రకటించకపోవడం, డీఏలు పెండింగ్‌లో ఉంచడం, పీఆర్సీ కమిషన్ నియామకాన్ని వాయిదా వేయడం వలన ఉద్యోగులు నెలకు 2 నుంచి 4 వేల రూపాయలు నష్టపోతున్నారని తెలిపారు.

సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేస్తూ... వచ్చే మూడు నెలల్లో రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముందుగా ముఖ్యమంత్రి లేదా మంత్రివర్గ ఉపసంఘం ఉద్యోగ సంఘాలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని కోరింది. జిల్లాలు, డివిజన్ల స్థాయిలో ఏపీ జేఏసీ అమరావతి మెన్-విమెన్ విభాగాల ఖాళీలు భర్తీ చేసి పూర్తి స్థాయిలో కార్యవర్గాలను ఏర్పాటు చేయాలని కూడా తీర్మానించింది. ఇక కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి మేనిఫెస్టోలో చెప్పిన సంక్షేమ పథకాలు, సచివాలయ సిబ్బందికి పదోన్నతులు, నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని కోరింది. పంచాయతీ సెక్రటరీ గ్రేడ్-6 పోస్టులకు మాత్రమే ప్రత్యక్ష నియామకాలు జరగాలని సూచించింది. బొప్పరాజుతో పాటు పలిశెట్టి దామోదరరావు, టీవీ ఫణి పేర్రాజు, కే.సంగీతరావు తదితరులు మాట్లాడారు. వివిధ ఉద్యోగ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నవంబర్ 7 నుంచి అనంతపురంలో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక పోటీలు




**విజయవాడ(జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం విజయవాడలోని లెనిన్ సెంటర్ రెవెన్యూ భవనంలో జరిగింది. 26 జిల్లాల యూనిట్లు, సిటీ (సి.సి.ఎల్.ఏ) యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెవెన్యూ శాఖ క్షేత్రస్థాయిలో ప్రజలకు అత్యంత చేరువగా ఉంటుందని, అధికారులు -ఉద్యోగులు ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలకు అనుగుణంగా పనిచేసి ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, జవాబుదారీ పాలన అందించాలని పిలుపునిచ్చారు.

**ఉద్యోగుల సమస్యలపై చర్చ**

సమావేశంలో అన్ని జిల్లాల అధ్యక్షులు మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయాలకు కనీస నిధులు కూడా అందడం లేదని, ఆఫీసు మెయింటినెన్స్ కోసం కేవలం నెలకు ?220 ఇస్తున్నారని, వందలాది కోర్టు కేసులు నడిపేందుకు ఎలాంటి నిధులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. అద్దె వాహనాల కోసం నెలకు ఇవ్వాల్సిన ?35,000 కూడా పూర్తిగా అందలేదని, కనీస నిధులు తక్షణమే ఇవ్వాలని కోరారు.

మౌలిక సదుపాయాల విషయానికొస్తే ం పలు తహసీల్దార్ కార్యాలయాలు శిథిలావస్థలో ఉన్నాయని, కొన్ని అద్దె భవనాల్లోనూ సదుపాయాలు లేకుండా పనిచేస్తున్నారని చెప్పారు. కంప్యూటర్లు 15 ఏళ్ల క్రితం ఇచ్చినవే ఉండడంతో, పెరిఫెరల్స్, ప్రింటర్లు, పేపర్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.

అలాగే, శాఖలో చేరుతున్న కొత్త ఉద్యోగులకు ఎలాంటి శిక్షణ లేకపోవడంతో, కొత్త చట్టాలు, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన లోపిస్తోందని, వెంటనే రెవెన్యూ అకాడమీ ఏర్పాటు చేసి ప్రతి ఉద్యోగికి తగిన శిక్షణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**7వ రాష్ట్రస్థాయి క్రీడలు**

రాష్ట్రంలోని రెవెన్యూ ఉద్యోగుల ఐక్యత, స్ఫూర్తి పెంపొందించేందుకు 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక పోటీలు అనంతపురం జిల్లా ఆర్డీటీ క్రీడా మైదానంలో నవంబర్ 7, 8, 9 తేదీలలో జరపాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ క్రీడలకు సహకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి సంఘం ధన్యవాదాలు తెలిపింది.

**జాతీయస్థాయిలో గుర్తింపు**

రెవెన్యూ శాఖ ఆన్లైన్ కోర్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్, రీసర్వే 2.0 ప్రాజెక్టుల ద్వారా ప్రజలకు అందిస్తున్న అద్భుతమైన సేవలకు జాతీయస్థాయిలో రెండు స్కోచ్ అవార్డులు రావడం ఆనందకరమని, రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ ఉద్యోగి, అధికారిని అభినందించారు.

రెవెన్యూ శాఖకు మద్దతు ఇస్తూ, జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చేలా చేసిన రెవెన్యూ శాఖామాత్యులు అనగాని సత్య ప్రసాద్, సి.సి.ఎల్.ఏ & స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయలక్ష్మికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**తహసీల్దార్లతో సమావేశాలు**

రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో తహసీల్దార్లతో నిర్వహిస్తున్న సమావేశాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని, వీటి ద్వారా ప్రభుత్వ విధానాలు, వేగవంతమైన, పారదర్శకమైన పాలనపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకట రాజేష్, సహాధ్యక్షులు పితాని త్రినాథ రావు, ఉపాధ్యక్షులు జీవన్ చంద్ర శేఖర్, ఎన్.శ్రీనివాస్, గొట్టాపు శ్రీరామమూర్తి, అల్లంపాటి పెంచల రెడ్డి, నుదురుమాటి శ్రీనివాస మూర్తి, క్రీడలు-సాంస్కృతిక కార్యదర్శి డి.రాజేంద్ర వర్మ, కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నూరు విజయలక్ష్మి తదితర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లాల అధ్యక్షకార్యదర్శులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో ఘనంగా ముగిసిన మెగా క్రికెట్ టోర్నమెంట్

○ **విజేతలుగా ఫీర్లెస్స్ ఫాల్ కాన్స్ - రన్నరప్‌గా ఎస్.బి.ఎం.ఎస్ జట్టు**



**శ్రీశైలం (జర్నలిస్ట్ ఫైల్):** శ్రీశైలం పట్టణంలో శనివారం స్పోర్ట్స్ సంబరాలు అట్టహాసంగా ముగిశాయి. బుడ్డా వెంగళరెడ్డి, అన్నదానం భద్రయ్య స్వామి జ్ఞాపకార్థంగా భారీ స్థాయిలో నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా పూర్తయ్యింది.

ఈ టోర్నీలో విజేతలుగా ఫీర్లెస్స్ ఫాల్ కాన్స్ నిలిచారు. రన్నరప్‌గా ఎస్.బి.ఎం.ఎస్ జట్టు గెలుపొందింది. టోర్నమెంట్ ప్రధాన స్పాన్సర్ బొబ్బిటీ ఎల్లా శేఖర్ రెడ్డి ప్రథమ బహుమతి రూ.50,000 నగదు, ద్వితీయ బహుమతి రూ.25,000 నగదు స్పాన్సర్ చేశారు.

టోర్నీ ముగింపు వేడుకలో ముఖ్య అతిథులుగా శ్రీశైలం వన్ టౌన్ సీఐ జి. ప్రసాద్ రావు, టిడిపి మండల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, స్థానిక కూటమి నాయకులు ఉమామహేశ్వర్ సింగ్, జనసేన నాయకుడు అశోక్ పాల్గొని విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా టోర్నమెంట్ ఆర్గనైజర్ బాబురావు మాట్లాడుతూ – "క్రీడల ద్వారా యువతలో స్నేహభావం, అనుబంధం పెరుగుతాయి. గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులను వెలికితీయడమే ఈ టోర్నీ ప్రధాన లక్ష్యం" అని తెలిపారు.

శ్రీశైలం పరిసర గ్రామాల నుండి పలు జట్లు పాల్గొనగా, యువత ఉత్సాహంగా ఆడిన ఈ పోటీలకు స్థానిక ప్రజలు, రాజకీయ నాయకులు, ప్రముఖులు హాజరై టోర్నమెంట్ విజయవంతం కావడానికి సహకరించారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు సురవరం పోరాడారు : ముఖ్యమంత్రి చంద్రబాబు



○ **సుధాకర్‌రెడ్డి భౌతిక ఖాయానికి సీఎం నివాళులు**

**హైదరాబాద్(జర్నలిస్ట్ ఫైల్):** ప్రజాస్వామ్య పరిరక్షణకోసం సీపీఐ నేత సురవరం సుధాకర్ రెడ్డి పోరాడారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమం, దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. హిమాయత్ నగర్‌లోని సీపీఐ ప్రధాన కార్యాలయం మఖ్దూం భవన్‌లో సుధాకర్ రెడ్డి భౌతిక ఖాయానికి చంద్రబాబు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డితో ఉన్న రాజకీయ సంబంధాలను గురించి నేతలతో పంచుకున్నారు. అనంతరం మాట్లాడుతూ....'సురవరంతో నాకు సుదీర్ఘ రాజకీయ అనుబంధం ఉంది. సుధాకర్ రెడ్డి, నేను కలిసి ఎన్నో రాజకీయ పోరాటాలు చేశాం. నిత్యం ప్రజాహితం కోసం ఆయనతో కలిసి పోరాడాము. ఎమ్మెల్యేగా, ఎంపీగా ప్రజలకు సేవలందించారు. సుధాకర్ రెడ్డి నేన్ను ప్రత్యేకంగా అభిమానించేవారు. నేను చేసే పనుల్ని, కార్యక్రమాల్ని అభినందించి ప్రోత్సహించేవారు. ఆయన సేవల్నీ, పోరాటాలను నా జీవితంలో ఎప్పుడూ మర్చిపోలేను. సుధాకర్ రెడ్డి చనిపోయినా పోరాట వారసత్వాన్ని మనకు ఇచ్చిపోయారు. సుధాకర్ రెడ్డి మరణం సీపీఐతో పాటు, తెలుగు వారికి తీరని లోటు. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా' అని సీఎం చంద్రబాబు అన్నారు.

# అరాచక పాలనతో కూటమి ప్రభుత్వం

○ **ప్రజల చేతిలో తప్పదు గుణపాఠం: ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి**



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** అభివృద్ధిని గాలికొదిలి అప్రజాస్వామిక, అరాచక పాలనతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి మండిపడ్డారు. అందులో భాగంగానే దాడులు, దౌర్జన్యాలతో తెలుగుదేశం నేతలు రెచ్చిపోతున్నారని ఆయన ఆరోపించారు. విజ్ఞులైన ప్రజలు అంతా గమనిస్తున్నారనీ.. తగిన గుణపాఠం నేర్పించేందుకు సిద్ధంగా ఉన్నారనీ.. లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేశారు.

పల్నాడు జిల్లా నూజెండ్ల మండలం టి.అన్నవరం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ప్రసాద్‌పై శనివారం రాత్రి అదే గ్రామానికి చెందిన టీడీపీ నేతలు దాడి చేసారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడి గుంటూరులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రసాద్ చికిత్స పొందుతున్న సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పార్టీ నేతలతో కలిసి ఆదివారం ఉదయం ఆసుపత్రికి వెళ్లి ప్రసాద్ పరిస్థితిపై వైద్యులను ఆరా తీశారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుందని ఆరోపించారు. ఒక పథకం ప్రకారం వరుసగా జరుగుతున్న దాడులే అందుకు నిదర్శనమని ఆయన నిందించారు. అందులో భాగంగానే పల్నాడు జిల్లా నూజెండ్ల మండలం టి.అన్నవరంలో ప్రసాద్‌పై పాశవికంగా దాడి చేసినట్లు ఆయన చెప్పారు. ఆ గ్రామంలో తమకు ఎదురే లేకుండా చేసుకోవాలన్న ఏకైక లక్ష్యంతో ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తెలుస్తోం దని పేర్కొన్నారు. కేవలం 2024 ఎన్నికల సమయంలో కూటమి నేతలు చేస్తున్న రిగ్గింగ్‌కు అడ్డుపడ్డాడనే కారణంగా భౌతిక అంతానికి పూనుకోవడం అత్యంత దుర్మార్గమని తెలిపారు. దీనికి తగిన మూల్యం చెల్లించుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయని లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేశారు.

# 'ఎస్ఆర్ఎం వర్సిటీలో ఘనంగా ఫౌండర్స్ డే'



**అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్) :** ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం వ్యవస్థాపకులు డాక్టర్ టీఆర్ పారివేందర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఫౌండర్స్ డే కార్యక్రమాలను నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ ఆచార్య సతీష్ కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో భారీగా మొక్కలు నాటి పచ్చదనం ప్రాముఖ్యతను వివరించారు. నిడమర్రు, కురగల్లు, నీరుకొండ గ్రామాల్లో యూనివర్సిటీ ఉచితంగా ప్రారంభించిన ట్యూషన్ సెంటర్ల చిన్నారులకు స్వీట్లు సంపిణీ చేశారు. ఆయా ట్యూషన్ సెంటర్లను నడుపుతున్న టీచర్లకు ప్రో వీసీ సతీష్కుమార్ ప్రత్యేక బహుమతులను అందజేశారు. ఆనంతరం నిడమర్రు క్రిస్టియానా చిల్డ్రన్ హోమ్ లో ఉంటున్న విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. హోమ్ నిర్వాహకుల అభ్యర్థన మేరకు విద్యార్థుల కోసం పరిశుభ్రమైన ఆర్వో ప్లాంట్ ను విరాళంగా అందజేశారు. అనంతరం మంగళగిరిలోని అమ్మ వృద్ధుల ఆశ్రమానికి వెళ్లి అక్కడున్న వయోవృద్ధులకు పండ్లు, బియ్యం పంపిణీ చేశారు. యూనివర్సిటీ ముఖ్య సలహాదారు డాక్టర్ వి ఎస్ రావు స్వయంగా రూ 5000 విరాళంగా వృద్ధుల ఆశ్రమానికి అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్. సతీష్ కుమార్, ఆచార్య సిఎస్ రావులు ఫౌండర్ ఛాన్సలర్ డాక్టర్ టీఆర్ పారివేందర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్లు అనూప్ సింగ్, మేజర్ జనరల్ గురుదీప్ సింగ్, పంకజ్ బల్వేరియా, రేవతీ బాలక్రిష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

# కంగ్రాట్స్ బాలయ్య



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ కు అరుదైన గౌరవం దక్కడంపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆనందం వ్యక్తం చేశారు. ఇటీవలే హీరోగా 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బ్రిటన్ కు చెందిన ప్రతిష్ఠాత్మక 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' ఆయనకు 'గోల్డ్ ఎడిషన్ రికగ్నిషన్' ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో ఈ అవార్డుకి ఎంపికైన తొలి నటులు బాలకృష్ణ కావడం యావత్ తెలుగు జాతికి గర్వకారణం అన్నారు. నందమూరి బాలకృష్ణ తన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో కథానాయకుడిగా చేసిన వైవిధ్యమైన పాత్రలు అమోఘం అన్నారు. ఇప్పటికే 2025 జనవరిలో ఆయనకు భారతదేశంలో అత్యున్నతమైన పద్మ భూషణ్ అవార్డు లభించిందని, ఇప్పుడు ఏకంగా అంతర్జాతీయ అవార్డు వరించడం ఆయన అంకిత భావానికి నిదర్శనం అన్నారు. అదేవిధంగా ఇటీవల 71 వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో భాగంగా బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి చిత్రం ఎంపిక అయిందని, ఈ 2025 ఇయర్ లో బాలయ్యదే హవా అన్నారు. ఈ సందర్భంగా బాలయ్య బాబుకు మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు.

# అభాగ్యులను ఆదుకునే సేవా సంస్థలను ప్రోత్సహించాలి

○ **లావు శ్రీకృష్ణదేవరాయలు, లోక్ సభ సభ్యులు**



**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్) :** సమాజంలో అనాధలను, అభాగ్యులను, మానసిక వికలాంగులను ఆదుకుంటున్న కార్మెల్ సేవా సదన్ లాంటి సంస్థలను ప్రోత్సహించడం మనందరి కర్తవ్యమని నరసరావుపేట లోక్ సభ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. ఈనెల 24వ తేదీ ఆదివారం ఉదయం గుంటూరులోని గోరంట్ల వద్ద గల కార్మెల్ సేవా సదన్ ప్రాంగణంలో జరిగిన ప్రహరీ గోడ ప్రారంభోత్సవం మరియు సేవా సంస్థల ఆత్మీయ సమ్మేళనాన్ని లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రారంభించి ప్రసంగించారు. సభకు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రసంగిస్తూ కార్మెల్ సేవా సదన్ వ్యవస్థాపకులు జాక్ క్లమాకస్(గోతాల స్వామి) గత మూడు దశాబ్దాలుగా పొన్నూరు పట్టణంలో 300 మంది మానసిక వికలాంగులైన మహిళలకు, గుంటూరులోని గోరంట్ల వద్ద 75 మంది మానసిక వికలాంగులైన పురుషులకు ఉచితంగా భోజన, వసతిలతో పాటు సేవలను అందించడం వారి నిస్వార్థ సేవా తత్పరతకు నిదర్శనమన్నారు. భారతదేశం ప్రపంచ స్థూల జాతీ-యోత్పత్తి లో 3వ స్థానానికి చేరుకోబోతుందని, మరోవైపు ఆర్థిక అసమానతలు, పేదరికం కొనసాగుతున్నాయని, వీటిని తొలగించేందుకు ప్రభుత్వాలతో పాటు సేవా కార్యక్రమాలను నిస్వార్థంగా నిర్వహిస్తున్న సేవా సంస్థలకు సంపూర్ణ తోడ్పాటును అందిస్తానని తెలిపారు. ప్రముఖ సేవా తత్పరులు డా. బొమ్మిడాల శ్రీ కృష్ణమూర్తి ప్రసంగిస్తూ ఆమెరికాలో స్థాపించిన రెడ్ క్రాస్ ప్రపంచ వ్యాప్తంగా సేవలను అందిస్తుందని, నైటింగేల్ సేవలు నర్సింగ్ సేవలు బలోపేతం అయ్యేందుకు తోడ్పడిందని, మదర్ తెరిస్సా కృషిబడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతిగా వెలిగించిందని, కుగ్లర్ ఆసుపత్రి గుంటూరు జిల్లాలో లక్షలాది పేద రోగులకు వైద్య సేవలను అందించిందని సేవా రంగాల చారిత్రిక విషయాలను సోదాహరణంగా విచారించారు. కేరళలో జన్మించిన జాక్ క్లమాకస్ కార్మెల్ సేవా సదన్ ను స్థాపించి దాదాపు 400 మంది మానసిక వికలాంగులకు అండగా నిలిచారన్నారు.

గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ శర్వాణి రెడీమిక్స్ అధినేత పెద్దిరెడ్డి గోపాల్ రెడ్డి కార్మెల్ సేవా సదన్ ప్రహరీ గోడ నిర్మాణానికి దాదాపు పది లక్షలు రూపాయలు వెచ్చించడం హర్షణీయమన్నారు. కార్మెల్ సేవా సదన్ చేస్తున్న కృషి అభినందనీయమని, సేవా సంస్థలకు గుంటూరు నగర పాలక సంస్థ సంపూర్ణ తోడ్పాటును అందిస్తుందని ప్రకటించారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ గుంటూరు నగరంలో దాదాపు 25 సేవా సంస్థలు బహుముఖ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయని, వీటన్నింటినీ కలిపి ఐక్యంగా కృషి చేస్తే మరిన్ని సత్ఫలితాలు వస్తాయన్నారు. నేటి రాజకీయాల్లో లావు శ్రీకృష్ణదేవరాయలు లాంటి నిజాయితీపరులు, అభివృద్ధిని కాంక్షించే వారు అరుదుగా ఉన్నారని, వీరి సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ శాసనమండలి సభ్యులు కె.ఎస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ గుంటూరు నగరంలో డాఎఎ బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి చేస్తున్న సేవలు అద్వితీయమని, వారిని ఆదర్శంగా తీసుకొని గుంటూరు నగరంలో ఉన్న ధనవంతులు దాతృత్వాన్ని ప్రదర్శించుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి పల్నాడు ప్రాంతంలో శ్రీకృష్ణదేవరాయలు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. శర్వాణి ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గోపాల్ రెడ్డి ప్రసంగిస్తూ కార్మెల్ సేవా సదన్ ప్రహరీ గోడ నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించడం గర్వకారణంగా ఉందన్నారు. గుంటూరు నగరంలో బహుముఖ సేవలందిస్తున్న సేవా సంస్థలకు శర్వాణి ఇండస్ట్రీస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్మెల్ సేవా సదన్ వ్యవస్థాపకులు జాక్ క్లమాకస్(గోతాల స్వామి) ప్రసంగిస్తూ కార్మెల్ సేవా సదన్ కు దాదాపు 16 లక్షల రూపాయలు వెచ్చించి ప్రహరీ గోడను నిర్మించిన దాతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అభాగ్యులను ఆదుకోవడం మరింత సంతృప్తిని, ఆనందాన్ని ఇస్తుందని వివరించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్ మాట్లాడుతూ గత మూడేళ్లగా గుంటూరు నగరంలో సంస్థ చేపడుతున్న బహుముఖ కార్యక్రమాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో అమ్మానాన్న చారిటబుల్ ట్రస్ట్, కోవిడ్ ఫైటర్స్, రుద్రా చారిటబుల్ ట్రస్ట్, కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్, నేస్తం ఫౌండేషన్, రేట్ పేయర్స్ అసోసియేషన్, అభినందన ఫౌండేషన్, చైల్డ్ హార్ట్ ఫౌండేషన్, స్టూడెంట్ యూనియన్ ఫర్ నేషన్, హ్యాపీ కేర్ ఓల్డ్ ఏజ్ హోమ్, బహుజన మహాసభ కేంద్రం, మాతృదేవోభవ సంస్థల ప్రతి విధులను ఘనంగా సత్కరించి, వారి సేవలను కొనియాడారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467